


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

సోమవారం 14 జులై 2025 పేజీలు 8


## సీసీ కుంటలో బస్టాండ్ లేక ప్రయాణికుల తీవ్ర ఇబ్బందులు

- ఎన్నో ఏండ్ల నుంచి ఎదురు చూస్తున్న ప్రజలు
- ప్రజాప్రతినిధులు అధికారులు స్పందించి బస్టాండు ఏర్పాటు చేయాలి

**చిన్నచింతకుంట, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో ఎన్నో సంవత్సరాల నుండి వేచి చూస్తున్న ప్రజలకు బస్టాండ్ నిర్మాణం జరుగుతుందన్న కల నెరవేయడం లేదు. ఎన్నో ఏళ్లుగా వేచి చూస్తున్నా బస్టాండ్ నిర్మాణం చేపట్టడం లేదు స్థానిక ఎన్నికలప్పుడే మాత్రమే ప్రచారంలోకి తీసుకొస్తున్నారు తప్ప ఆ తర్వాత పలు కారణాలు చూపుతూ బస్టాండ్ నిర్మాణం జాప్యం చేస్తున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.గ్రామస్తులకు బస్టాండ్ లేక వాన కాలంలో ప్రయాణించే ప్రయాణికులు ఎక్కడికి వెళ్లి నిల్చోవాలో తెలియక తడిసి ముద్ద అయిపోతున్నారు. ఎండాకాలంలో ఎండ తీవ్రతకు తట్టుకోలేక నిల్చోడానికి చుట్టుపక్కల ఉన్న పండ్ల బండ్ల వద్ద షాపుల వద్ద నీడ కోసం వెతుక్కుంటున్నారు. బస్సుల కోసం గంటలకొద్దీ వేచి ఉండాల్సి వస్తుందని, కనీసం 5 నిమిషాలు ఎక్కడ కూర్చోలో తెలియక మండల కేంద్రానికి వచ్చి ప్రయాణించాలంటనే జనాలు వణికిపోతున్నారు. ప్రతినిత్యం వివిధ గ్రామాల నుండి మండల కేంద్రానికి వచ్చి జిల్లా కేంద్రాలకు,పట్టణాలకు, చుట్టుపక్కల గ్రామాలకు వెళ్లాలంటే బస్సులు, వాహనాల కోసం గంటల తరబడి నిల్చో లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రజల యోగక్షేమాలు, అవసరాలు పట్టించుకోని ప్రజాప్రతినిధులు తీరు పై ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులు చొరవ చూపి బస్టాండ్ లేదా బస్ షెల్టర్ అన్నా నిర్మాణం చేస్తే మండల ప్రజలకు ప్రయాణికులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పలువురు అభిప్రాయ పడుతున్నారు. మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయం లతోపాటు బస్సు ప్రయాణానికి వచ్చే ప్రజలకు, ప్రయాణికులకు మూత్రశాలలు లేక తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారు. మహిళలు మాత్రం వారి బాధలు వర్ణనాతీతం ఇప్పటికైనా ప్రభుత్వం మండల కేంద్రంలో అనువైన స్థలంలో మూత్రశాలల ఏర్పాటు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



## అభివృద్ధిని చూసి ఓర్వలేక చిల్లర రాజకీయాలు.

- మతిస్థిమితం కోల్పోయి మాట్లాడుతున్న జైపాల్ యాదవ్.
- ఈ ప్రాంతంపై చిత్తశుద్ధి ఉంటే అభివృద్ధి చెందేది.
- మూడు పర్యాయాలు ఎమ్మెల్యేగా ఉన్న అభివృద్ధి శూన్యం.
- భూ కబ్జాలు, వందల ఎకరాల సంపాదన కే ప్రాధాన్యత.
- కసితో పనిచేస్తున్న ఎమ్మెల్యే పై విమర్శలు చేయడం సిగ్గుచేటు.
- ఈ ప్రాంతం అభివృద్ధి చెందొద్దా.
- మార్కెట్ చైర్మన్ పాక మనీలా సంజీవ్ యాదవ్.



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి ప్రాంతంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక బీఆర్ఎస్ నాయకులు చిల్లర రాజకీయాలు చేస్తున్నారని కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పాక మనీలా సంజీవ్ యాదవ్ విమర్శించారు. ఆదివారం కల్వకుర్తి పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మనీలా సంజీవ్ యాదవ్ మాట్లాడుతూ పాత గోడలకు కొత్త సున్నాలు వేసుకుంటున్నారని అవహేళనంగా మాట్లాడడం మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, బిఆర్ఎస్ నాయకులపై తనదైన శైలిలో విరుచుకుపడ్డారు. ఎన్నికల సమయంలో ఓట్ల రాజకీయం కోసం హడావుడిగా 17 కోట్లతో వంద పడకల ఆసుపత్రి నిర్మిస్తామని చెప్పి, ప్రొసీడింగులు, శిలాఫలకాలికే పరిమితమైందని ఘాటుగా విమర్శించారు, ఈ ప్రాంతంపై చిత్తశుద్ధి ఉంటే అభివృద్ధి చెందేదని, కపట ప్రేమ చూపిస్తూ పబ్బం గడుపుకున్నారని మనీలా సంజీవ్ యాదవ్ మండిపడ్డారు, నాలుగు జాతీయ రహదారులు నేనే తెచ్చానని చెప్పుకోవడం విడ్డూరమన్నారు, నాగర్ కర్నూల్, అచ్చంపేట, జడ్చర్ల లో వంద పడకల ఆసుపత్రి నిర్మించారని కల్వకుర్తిలో ఎందుకు వంద పడకల ఆసుపత్రి నిర్మించలేదో ప్రజలకు సమాధానం చెప్పాలని జైపాల్ యాదవ్ ను ప్రశ్నించారు, గాలిలో కాగితాలు సృష్టించి అరచేతిలో వైకుంఠం చూపించారని జైపాల్ యాదవ్ పై విరుచుకుపడ్డారు, మూడు పర్యాయాలు ఎమ్మెల్యేగా ఉన్న ఈ ప్రాంతం అభివృద్ధిలో శూన్యమని విమర్శించారు. భూ కబ్జాలు, వందల ఎకరాల సంపాదనకు ఇచ్చిన ప్రాధాన్యత ఈ ప్రాంతం అభివృద్ధి పై ఇవ్వలేదని విమర్శించారు, కల్వకుర్తి పై నిజమైన ప్రేమ ఉంటే అన్ని విధాలుగా అభివృద్ధి చెందేదని పేర్కొన్నారు, కల్వకుర్తిలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక మతిస్థిమితం కోల్పోయి మాట్లాడుతున్నారని జైపాల్ యాదవ్ పై మండిపడ్డారు, ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతే తన రాజకీయ భవిష్యత్తు శూన్యం అవుతుందని, అభివృద్ధి చేస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పై బురద జల్లడం సిగ్గుచేటు అన్నారు, ఎమ్మెల్సీగా ఉన్నప్పుడు కసిరెడ్డి నారాయణరెడ్డి ఈ ప్రాంత రైతంగానికి సాగునీరు అందించడం కోసం అహర్నిశలు కృషి చేశారని గుర్తు చేశారు, 24 గంటలు కేఎల్ఐ కాలువల చుట్టే తిరిగారని ఆయన కృషితోనే ఈ ప్రాంత రైతన్నలకు 34 వేల ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు, సిద్దిపేట మంత్రులు ఉండడంతోనే గతంలో కే ఎల్ ఐ కాల్వ సైజు తగ్గిందని విమర్శించారు, కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వంలో నల్గొండ మంత్రులపై అసత్య ఆరోపణలు చేయడం హాస్యాస్పదమన్నారు, ఈ ప్రాంతం నుండే నల్గొండకు నీళ్లు వెళ్తాయని సిద్దిపేటకు వెళ్ళవని చురకలు అంటించారు, ఈ ప్రాంతంపై నల్లగొండ మంత్రులు కపట ప్రేమ చూపిస్తున్నారని విమర్శలు చేయడం సరైంది కాదన్నారు, గత ప్రభుత్వంలో గోకారం రిజర్వాయర్ ఎత్తు పెంచడంతో అనేక గ్రామాలు నీటముందుతాయని గ్రహించి కాలువ ఎత్తు తగ్గించి ఈ ప్రాంత పై చిత్తశుద్ధి చాటుకున్నారన్నారు, నల్గొండ మంత్రులకు, సిద్దిపేట మంత్రులకు ఉన్న తేడా ఏందో ఇదే నిదర్శనం అన్నారు, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కసితో పని చేస్తున్నారని, పనిచేసే ఎమ్మెల్యే పై విమర్శలు చేయడం సిగ్గుచేటు అన్నారు, అభివృద్ధికి సహకరించాలే తప్ప అడ్డు రావద్దని హితవు పలికారు, ఈ ప్రాంతం అభివృద్ధి చందొద్దా అని మనీలా సంజీవ్ యాదవ్ ప్రశ్నించారు, నియోజవర్గంలో ఇటీవలే 250 కోట్లతో రోడ్లు, ఆసుపత్రులు పలు అభివృద్ధి పనులను ప్రారంభించుకోవడం జరిగిందని మనీలా సంజీవ్ యాదవ్ పేర్కొన్నారు, కల్వకుర్తిలో 45 కోట్ల 50 లక్షలతో 100 పడకల ఆసుపత్రి పనులు త్వరలో ప్రారంభమవుతాయన్నారు, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి నీళ్ల నారాయణరెడ్డిగా పేరు తెచ్చుకోవడమే కాక రోడ్ల నారాయణరెడ్డిగా పేరు తెచ్చుకుంటున్నారని కొనియాడారు, నీళ్లు, రోడ్లు, మౌలిక వసతులతో కల్వకుర్తి ముఖచిత్రమే మారుతుందని మార్కెట్ చైర్మన్ మనీలా సంజీవ్ యాదవ్ ధీమా వ్యక్తం చేశారు, మళ్లీ ఇలాంటి చిల్లర రాజకీయాలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు, రానున్న కాలంలో ప్రజలే తగిన బుద్ధి చెప్తారని మనీలా సంజీవ్ యాదవ్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో మార్కెట్ వైస్ చైర్మన్ పండిత్ రావు, డైరెక్టర్లు రమకాంత్ రెడ్డి, కొండల్, బిమ్లా నాయక్, దాచేపల్లి శ్రీను, కృష్ణయ్య, ముస్తఫా, తదితరులు ఉన్నారు.

## సౌతిండియా కరాటే చాంపియన్ షిప్ లో కింగ్ షోటోకాన్ విద్యార్థుల ప్రతిభ





**పాలమూరు మేజర్ న్యూస్:** షాద్ గర్ పట్టణంలో శనివారం జరిగిన సౌతిండియా నేషనల్ కరాటే చాంపియన్ షిప్ లో జిల్లా కేంద్రానికి చెందిన కింగ్ షోటోకాన్ కరాటే డూ ఇండియా గాంధీ రోడ్డు విద్యార్థులు ప్రతిభచాటి పతకాలు సాధించినట్లు ఫౌండర్, సీనియర్ కరాటే మాస్టర్ జహంగీర్ పాష ఖాద్రీ తెలిపారు. ఆదివారం స్థానిక మహాత్మాగాంధీ రోడ్డు స్కూల్ ఆవరణలో పతకాలు సాధించిన విద్యార్థులను కింగ్ షోటోకాన్ వైస్ చైర్మన్, మాజీ కౌన్సిలర్ చెన్న వీరయ్య అభినందించారు.కింగ్ షోటోకాన్ కరాటే డూ ఇండియా ద్వారా పలు అంతర్జాతీయ స్థాయిలలో పాల్గొని పథకాలు సాధిస్తున్నందుకు సంతోషం వ్యక్తం చేశారు.జహంగీర్ పాషా ఖాద్రీ మాట్లాడుతూ మా కింగ్ షోటోకాన్ కరాటే డూ ఇండియా 30 సంవత్సరాల నుండి సమ్మర్లో ఉచిత శిక్షణ ఇస్తున్నట్టు తెలిపారు. ఆదివారం సౌత్ ఇండియా పోటీల్లో సాబేర్ పాష బ్రౌన్ బెల్ట్ విభాగంలో బంగారు పతకం, గ్రాండ్ చాంపియన్ షిప్, కలర్ బెల్టులో బాలే షరీఫ్ బంగారు పతకం, గ్రాండ్ చాంపియన్ షిప్, బాలికల కటా కలర్ బెల్టులో అయేషా బేగం గ్రాండ్ ఛాంపియన్ షిప్ పొందగా కలర్ బెల్టులో హుమేరా రన్నరప్ సాదించినట్లు తెలిపారు. ఆయా విభాగాల్లో మారియ బేగం, హుమేరా బేగం, హప్స బేగం. అయేషా బేగం, ఖిబ్రా, సదా, గుల్ షిఫ, వెన్నెల, ఖాసిం, సాబేర్, షరీఫ్, ఫైజాన్ బంగారు పతకాలు, అమాన్ రజత పతకం, జాల్పికర్, నిఖిల్, ఖాజ అజీజ్, బిలాల్ ఆజమ్ కాంస్య పతకాలు సాధించినట్లు తెలిపారు. కింగ్ షోటోకాన్ విద్యార్థులు రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయస్థాయి పోటీల్లో పథకాలు సాధిస్తున్నట్లు తెలిపారు.

## క్రీడా అకాడమీ ప్రవేశాలకు హాజరు కండి

**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో గచ్చి బౌలి ఎల్బి స్టేడియంలో నూతనంగా ఏర్పాటు చేసిన క్రీడా అకాడమీలో 2025-26 విద్యా సంవత్సరం బాల బాలికలకు ప్రవేశం కల్పిస్తున్నట్లు ఇంఛార్జి డీ వై ఎస్ ఓ సాయినాథ్ ఇక ప్రకటనలో తెలిపారు.హాకీ అథ్లెటిక్స్,హ్యాండ్ బాల్,ఫుట్ బాల్ క్రీడా అంశాల్లో ఈ నెల 15,16 తేదీల్లో ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఆసక్తిగల విద్యార్థులు విద్యార్హత,జనన,క్రీడా,ఆధార్ కార్డు ద్రవ పత్రాలు 10 పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు తీసుకుని ఉదయం 7 గంటలకు ఏల్బి స్టేడియంలో హాజరు కావాలని తెలిపారు.

## ఇసుక టిప్పర్ పట్టివేత

**నవాబుపేట్ మేజర్ న్యూస్:** అక్రమంగా ఇసుక తరలిస్తున్న టిప్పర్ ను,పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ విక్రమ్ తెలిపారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం తెల్లవారుజామున మండల పరిధిలోని పర్వతాపూర్ మైసమ్మ దేవాలయం దగ్గర ఎలాంటి అనుమతులు లేకుండా ఉదండాపూర్ డ్యాం నుండి అక్రమంగా టిప్పర్ లో ఇసుక తరలిస్తున్న,మండల పరిధిలోని కొండాపూర్ గ్రామానికి చెందిన దోరమోని సతీష్ ను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని,ఎవరైనా అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యల తప్పవని ఎస్ఐ విక్రమ్ తెలిపారు.

## నీటిసంపులో పడి యువకుడు మృతి



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** నీటి సంపులో మునిగి యువకుడు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని సత్రోనీపల్లి తండాలో చోటు చేసుకుంది.ఎస్సై విక్రమ్ తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని దామముబండ తండ చెందిన కాట్రావత్ బాలు నాయక్(19) అమ్మమ్మ వాళ్ళ ఊరైన సత్రోనీపల్లిలో ఉంటూ టైల్స్ పని చేసేవాడు,ఆదివారం ఉదయం గ్రామ శివారులోని నీటి సంపు దగ్గరికి కాలకృత్యాలు తీర్చుకోవడానికి వెళ్లి ఈత రానందున ప్రమాదవశాత్తు నీటిలో మునిగి చనిపోయినట్లు బాలు తండ్రి భీమ్లా నాయక్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ విక్రమ్ తెలిపారు.

## శబరిమల అయ్యప్ప స్వామివారిని దర్శించుకున్న దేవరకద్ర టిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు యువ నాయకులు



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** కేరళ రాష్ట్రంలోని ప్రసిద్ధ పుణ్య క్షేత్రం అయిన శబరిమల దేవస్థానం ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి వారిని దర్శించుకున్న దేవరకద్ర మండల బీఆర్ఎస్ యూత్ అధ్యక్షులు యుగంధర్ రెడ్డి, కన్స్యూమర్ రైట్స్ రాష్ట్ర వైస్ చైర్మన్ నవీన్ గౌడ్, మున్నూర్ నాని, చంటి గౌడ్, కేశవులు ఇలా తీరసా యువకులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని. మొక్కులు చెల్లించుకున్నారు.

## గోరింటాకు అన్ని మతాల సంప్రదాయం





**పాలమూరు మేజర్ న్యూస్:** గోరింటాకు పెట్టుకోవడం అన్ని మతాలకు సంప్రదాయం గా మారిపోయిందని వీరశైవ లింగాయత్ మహిళా కమిటీ నాయకులు ఆవిటి నాగశ్రీ, బునేటి ఉషారాణి లు అన్నారు. ఆషాఢమాసం సంధర్భంగా ఆదివారం స్థానిక వీరణ్ణపేట లో విశ్వలింగాయత్ కమ్యూనిటీ హాల్ లో వీరశైవ లింగాయత్ లింగ బలిజ మహిళా కమిటీ ఆధ్వర్యంలో గోరింటాకు మహోత్సవం కార్యక్రమం నిర్వహించారు. గోరింటాకు పెట్టుకుంటే ఆరోగ్యం,అందం,ఆకర్షణ లతో మహిళలు మనోవికాసం విరాజిల్లుతోందని వారు అన్నారు.కార్యక్రమంలో కొండ రాజేశ్వరీ, వైశాలి,సౌమ్య,శెట్టి సుమిత్ర,ముక్తా భాగ్యం, పోకల నీలమ్మ, శ్రీదేవి, సుజాత, మహిళలు పాల్గొన్నారు.

# బీసీల హక్కుల కోసం కాంగ్రెస్ తీసుకున్న చరిత్రాత్మక ఆర్డినెన్స్

## - సామాజిక న్యాయానికి తెలంగాణ మద్దతు



**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** ఎ. సంజీవ్ ముదిరాజ్ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ మరియు మైనారిటీ విభాగాల ఇన్‌చార్జ్ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి శరేవంత్ రెడ్డి నాయకత్వంలో, బీసీ వర్గాలకు తగిన ప్రాతినిధ్యం కల్పించాలనే ఉద్దేశంతో, తెలంగాణ పంచాయితీరాజ్ చట్టం %-% 2018లో సవరణలు చేస్తూ, ఆర్టికల్ 213 ప్రకారం ఆర్డినెన్స్ జారీ చేయాలని నిర్ణయించింది. దీనివల్ల బీసీ రిజర్వేషన్లు పెరుగుతాయి మరియు అవసరమైతే 50% రిజర్వేషన్ పరిమితిని దాటే అవకాశమూ ఉంది. ఈ నిర్ణయం ఒక సామాన్య నిబంధన కాదని, ఇది రాజ్యాంగబద్ధమైన, సామాజిక న్యాయానికి అనుగుణమైన, మరియు బీసీ వర్గాల దీర్ఘకాలిక పోరాటానికి స్పందనగా వచ్చిన చర్యగా అభివృద్ధి చెందుతుంది. తెలంగాణలో బీసీలు రాష్ట్ర జనాభాలో సగానికి పైగా ఉన్నా, పాలనా వ్యవస్థలో వారికి తగిన ప్రాతినిధ్యం దక్కడం లేదు. ఇది ప్రజాస్వామ్యాన్ని హక్కుగా భావించే దేశంలో మూలంగా అన్యాయం. దీనిని సరిచేసేందుకు ఆర్టికల్ 213 ప్రకారం శాసనసభ సమావేశం లేనిప్పుడు తక్షణ చర్యగా ఆర్డినెన్స్ మంజూరు చేయవచ్చు.కాంగ్రెస్ ప్రభుత్వం అవకాశాన్ని కోల్పోకుండా, న్యాయం ఆలస్యం కాకుండా ఉండాలనే లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకుంది. చట్టపరమైన న్యాయం: బలమైన ఆధారాలు ఇంద్రసాహ్నీ తీర్పు (1992)లో 50% పరిమితి ప్రస్తావించబడినా, అదే తీర్పులో "అసాధారణ పరిస్థితుల్లో" ఆ పరిమితి మించవచ్చని కోర్టు పేర్కొంది .అది డేటా ఆధారంగా, సరైన పరిశీలనతో ఉండాలి. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వానికి ఈ మేరకు బలమైన ఆధారాలు ఉన్నాయి:కుల గణాంక సర్వేలు, బీసీ జనాభా 50% కి మించి ఉందని నిరూపించాయి.బీసీ కమిషన్ నివేదికలు, బీసీ వర్గాలు అన్ని రంగాల్లో వెనుకబడి ఉన్నాయని స్పష్టం చేశాయి.సమకాలీన అధ్యయనాలు, బీసీలు పాలనా వ్యవస్థలో తక్కువ స్థాయిలో ఉన్నారని సూచిస్తున్నాయి. ఈ డేటా ఆధారంగా తీసుకొచ్చే ఆర్డినెన్స్ రాజ్యాంగాన్ని విస్మరించేది కాదు, దాన్ని పరిపూర్ణం చేసే ప్రయత్నం. ముస్లిం మైనారిటీల రిజర్వేషన్ ఒక కాంగ్రెస్ విజయగాథ.2004లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో డా. వైఎస్. రాజశేఖర రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం, సామాజిక-ఆర్థికంగా వెనుకబడిన ముస్లిం మైనారిటీలకు 4% రిజర్వేషన్ కల్పిస్తూ ఆర్డినెన్స్ తీసుకువచ్చింది. ఈ ఆర్డినెన్స్‌ను తొలుత కోర్టుల్లో సవాల్ చేసినా, బీసీ కమిషన్ నివేదికలు, వెనుకబడినతనం ఆధారాలపై సుప్రీం కోర్టు చివరికి ఈ రిజర్వేషన్‌ను సమర్థించింది.ఇది ఇప్పుడు తెలంగాణలో తీసుకొచ్చిన బీసీ రిజర్వేషన్ ఆర్డినెన్స్‌కు న్యాయపరమైన అద్భుతమైన ఉదాహరణగా నిలుస్తుంది.కాంగ్రెస్ పార్టీ సంకల్పం రాహుల్ జీ యొక్క మాటలు, చర్యలుగాఈ ఆర్డినెన్స్ ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం ఓ రాజకీయ హామీని కాదు, ఒక సామాజిక బాధ్యతను నెరవేర్చింది. ఇది రాహుల్ గాంధీ జీ ఇచ్చిన హామీకి నిదర్శనం. జిత్ని ఆబాదీ, ఉత్నా హక్" (ఎంత జనాభా ఉంటే అంత ప్రాతినిధ్యం ఉండాలి. ఈ ఆర్డినెన్స్ ద్వారా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం, బీసీ వర్గాలను పాలనలో భాగస్వామ్యం చేసే చారిత్రక ఆరంభానికి దారితీస్తోంది. బీసీ ఉద్యమకారులు, న్యాయవాదులు, విద్యావేత్తలు, ప్రజాసంఘాలు అందరూ కలిసి ఈ చట్టబద్ధమైన, రాజ్యాంగబద్ధమైన ఉద్యమానికి బలమైన మద్దతు ఇవ్వాలి. ఇది బీసీల రాజకీయ పునరుద్ధరణకు శ్రీకారం. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న బీసీ రిజర్వేషన్ ఆర్డినెన్స్, సామాజిక న్యాయ చరిత్రలో ఒక మైలురాయి. ఇది న్యాయబద్ధమైనది, ఆధారాలతో కూడినది, మరియు ప్రజాస్వామ్యానికి నిజమైన సేవ.

# బీజేపీ దిమ్మెను ధ్వంసం చేసిన దుండగులను శిక్షించాలి

## - బీజేపీ నాగర్ కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి నాగరాజు





**చారకొండ : మేజర్ న్యూస్ :** మండలంలోని చంద్రాయన్ పల్లి గ్రామంలో భారతీయ జనతా పార్టీ దిమ్మెకు ఉన్నటువంటి జెండా పైపును గుర్తుతెలియని దుండగులు ధ్వంసం చేయడం జరిగిందని బీజేపీ నాగర్ కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి నాగరాజు తెలిపారు. పోలీస్ స్టేషన్లో దుండగులను వెంటనే శిక్షించాలని వినతి పత్రం హెడ్ కానిస్టేబుల్ తిరుమల రావు కి ఇచ్చారు. సందర్భంగా బిజెపి నాగర్ కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి నాగరాజు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ధ్వంసం చేయడం విరుద్ధమని ఇలాంటి దాడులకు పాల్పడిన దుండగులను గుర్తించి అరెస్టు చేసి శిక్షించాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు చెలమోని కృష్ణ, వెంకట్ గౌడ్, కన్నా, చంద్రారెడ్డి, శ్రీను, గోలి రాజు, నోముల శంకర్ గౌడ్, రాము యాదవ్ శరత్, తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 17 నుండి పెద్ద పల్లికి ఆర్టీసీ బస్సు

## - గ్రామ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కె నరసింహారావు





**తెలకపల్లి మేజర్ న్యూస్ :** తెల్కపల్లిమండల కాలనీ పరిధిలోని పెద్దపల్లి గ్రామానికి ఈనెల 17 నుంచి ఆర్టీసీ బస్సు రానుందని గ్రామ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు కే, నరసింహారావు తెలిపారు. ఆర్టీసీ బస్సును పెద్దపల్లి నుంచి తెలకపల్లి మండల కేంద్రానికి నడిపి సామని ఎమ్మెల్యే డాక్టర్ కుచ్ కుల రాజేశ్వరి రెడ్డి ఆమె ఇచ్చారు అదేవిధంగా పెద్దపల్లి నుంచి మరికల్ వరకు మంజూరైన బీటీ రోడ్డు పనులను ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి ప్రారంభించనున్నట్లు తెలిపారు. కొంతకాలంగా బస్సు సౌకర్యం లేనందున ప్రజలు ఇబ్బంది పడుతుండడంతో ఈ విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వెళ్ళగా స్పందించి బస్సు సౌకర్యం ఏర్పాటు చేసినట్లు పెద్దపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు కె. నరసింహారావు తెలిపారు.

# కుక్క దండయాత్ర..25 గొర్రెలు హతం



**ఊట్కూర్ మేజర్ న్యూస్ :** ఊట్కూర్ మండల పరిధిలోని కొల్లూరు గ్రామంలో ఒక కుక్క 25 గొర్రెలను చంపిన ఘటన నిన్న సాయంత్రం చోటు చేసుకుంది. ఇందుకు సంబంధిత వివరాలు ఇలా ఉన్నాయి కొల్లూరు గ్రామానికి చెందిన నేడుగం గోవింద్, సూరప్ప,ఉజ్జలి బాలప్ప, గుడిసె కిష్టప్ప, గడ్డం గోవిందు, కు సంబంధించిన గొర్రెలను కలిసి మెలిసి పోషిస్తూ జీవనం కొనసాగిస్తున్నారు.అందులో భాగంగానే శనివారం పెద్ద గొర్రెలను మేపడానికి వెళ్లగా.. చిన్న గొర్రె పిల్లలతో పాటు కొన్ని పెద్ద గొర్రెలను ఒక కంచె ఏర్పాటు చేసి అందులో వదిలి వెళ్లారు.అక్కడికి ఒక కుక్క చేరుకొని కంచలో కి ప్రవేశించింది. అయితే సాయంత్రం సమయంలో కంచ దగ్గర గొర్రెలు పెద్దగా అరవడంతో అక్కడికి వచ్చిన వారు చూడగా అప్పటికే 25 గొర్రెలు మృత్యువాత పడ్డాయి. మిగతా 23 గొర్రెలు కంచి ఎగిరి బయటికి వెళ్లి తమ ప్రాణాలను రక్షించుకున్నాయి గొర్రెలే జీవనాధారంగా బ్రతుకుతున్న తమ గొర్రెల మృత్యువాత పడటంతో బోరున విలపించారు. ఈ విషయం వెటర్నరీ డాక్టర్ కు తెలియజేయడంతో వారు వచ్చి మిగతా 23 గొర్రెలకు ట్రీట్మెంట్ అందించారు రెండు లక్షల వరకు నష్టం వాటిల్లినట్లు తెలిపారు.ప్రభుత్వం తరపున అధికారులు స్పందించి ఆదుకోవాలని గొర్రెల యజమానులు కోరారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం రాష్ట్ర నాయకులు కాయితి ఆశాదీప్ రెడ్డి



**చారకొండ: మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని జూపల్లి గ్రామానికి చెందిన అంకిల మైసమ్మ అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువ నాయకుడు కాయతి ఆశాదీపు రెడ్డి సమకూర్చిన ఐదువేల రూపాయలను స్థానిక నాయకులు బాధ్యత కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బాలాజీ బాలరాజ్, ఆశాదీప్ రెడ్డి యువసేన మండల అధ్యక్షుడు గిరి వర్ధన్ యాదవ్, చాంద్ పాషా, కడారి జంగయ్య, అంకెల వెంకటయ్య ,నరసయ్య, దయానాద్, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## బిసి రిజర్వేషన్లపై స్పష్టత ఇవ్వాలి

### మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందు నామాజీ



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం బిసి రిజర్వేషన్లపై స్పష్టత ఇవ్వాలని నారాయణపేట మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందు నామాజీ ఒక ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం వైఖరి చూస్తుంటే మళ్ళీ బిసి లని మోసం చేసే కుట్రగా స్పష్టమవుతున్నదని అన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసి లకు 42 శాతం రిజర్వేషన్లు అమలు పై రాష్ట్ర ప్రభుత్వం లోనే స్పష్టతనీ అన్నారు.ఆర్డినెన్సు ఎప్పుడు తీస్తారో చెప్పకుండానే రిజర్వేషన్లు అమలు అయ్యాయని సంబరాలు చేసుకోవడం విడ్డూరంగా ఉందన్నారు.రాష్ట్ర ప్రభుత్వానికి చిత్త శుద్ధి ఉంటే బిసి రిజర్వేషన్లపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు.బిసి రిజర్వేషన్లకు బిజెపి సంపూర్ణ మద్దతు ఉందని స్పష్టత ఇవ్వాల్సింది రాష్ట్ర ప్రభుత్వమేనని అన్నారు.కామారెడ్డి డిక్లరేషన్ ను తొక్కి పెట్టడానికే కాంగ్రెస్ జిమ్మిక్కులు చేస్తున్నదని విమర్శించారు.

## బీసీ రిజర్వేషన్లను 42 శాతం పెంచడం హర్షనీయం

### ఎస్ సూర్య మోహన్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు



**మరికల్ మేజర్ న్యూస్:** తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రెడ్డి ఇచ్చిన మాటకు కట్టుబడి చారిత్రాత్మక నిర్ణయం స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం బీసీ రిజర్వేషన్ల అమలకు రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలిపి పంచాయతీరాజ్ చట్టం 2018కి చేయాలని త్వరలోనే ఆర్డినెన్స్ చేయాలని నిర్ణయం సంతోషకరమని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఎస్ సూర్య మోహన్ రెడ్డి పేర్కొన్నారు. 33 శాతం ఉన్న రిజర్వేషన్లను 23 శాతానికి తగ్గించి బీసీలకు తీరని అన్యాయం చేసింది బిఆర్ఎస్ అని అన్నారు. బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచి బహుజనుల గౌరవాన్ని పెంచిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలకు కట్టుబడి పని చేస్తుందనడానికి నిదర్శనంగా మారిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి బీసీల తరఫున కృతజ్ఞతలు తెలుపుతున్నట్టుగా పేర్కొన్నారు.

## బిఆర్ఎస్ నాయకులు తప్పుడు ఆరోపణలు మానుకోవాలి...

### భూత్పూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు...



**మక్తల్ మేజర్ న్యూస్ :** బిఆర్ఎస్ నాయకులు తప్పుడు ఆరోపణలు మానుకోవాలని భూత్పూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. మండల పరిధిలోని భూత్పూరు గ్రామ బిఆర్ఎస్ నాయకులు. కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపిటిసి కే కురుమయ్య గౌడ్ రాజకీయ ఎదుగుదలను చూసి జీర్ణించుకోలేని కొందరు బిఆర్ఎస్ నాయకులు ఓర్వలేక తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని భూత్పూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కురుమయ్య గౌడ్, రఘుపతి రెడ్డి, బత్తలయ్య, విష్ణువర్ధన్ రెడ్డి, వాకిటి నాగప్ప, బొంబాయి నర్సిములు అన్నారు.ఇకపై ఇలాంటి దిగజారుడు రాజకీయాలు చేస్తే చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదని దానికి తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని కాంగ్రెస్ పార్టీ నాయకులు హెచ్చరించారు.

## విద్య, సామజిక, ఆర్థికంగా మైనారిటీలు ఎదగాలి

### - జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత





**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** దేశంలో మైనారిటీలు ఆర్థికంగా,సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడుతున్నారని కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ సరిత అన్నారు. జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని తేరుమైనంలో సభాధ్యక్షుడు అతికూర్ రెహమాన్ జరిగిన ఆవాజ్ తెలంగాణ రాష్ట్ర 3వ మహాసభలో ముఖ్య అతిధులుగా మాజీ పార్లమెంటు సభ్యురాలు సుభాషిణి అలి,జెడ్పి మాజీ చైర్ పర్సన్ కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత, గ్రంథాలయ రాష్ట్ర చైర్మన్ మహ్మద్ రియాజ్ హాజరైన్నారు. అతిధులు ప్రసంగిస్తూ తెలంగాణ రాష్ట్రంలోని నలుమూలల నుండి ఆవాజ్ కమిటీ రాష్ట్ర మహాసభ గద్వాల జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయడం ఎంతో సంతోషకరమైన విషయమన్నారు,దేశంలో రాష్ట్రంలో మైనార్టీల సిత్తిగతులపై పూర్తిస్థాయిలో అధ్యయనం చేయవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాలు మైనార్టీలపై విచ్చలవిడి దాడులు జరుగుతున్నాయని గోరక్షణ పేరుతో దాడులు వేసి హత్యలు చేస్తున్నారని బుల్డోజర్లతో మైనార్టీ ఇండ్లను కుల్చివేత ఏదేదో సాగుతుందని ప్రభుత్వ యంత్రంగానే సైతం మైనార్టీలపై దాడులను వినియోగించుకుంటున్న సంఘటనలు అనేకంగా జరుగుతున్నాయన్నారు,ఈ మతోన్మాద సంస్కృతి క్రమంగా తెలంగాణ రాష్ట్రంలో విస్తరిస్తున్నదని మతోన్మాద శక్తుల విషప్రచారం తెలంగాణ ప్రజలు మనసులను కలుషితం చేస్తుందని, మతోన్మాద శక్తులు సృష్టిస్తున్న అపోహాలు, అపార్థాలను దూరం చేయాలని మైనార్టీల ప్రజలకు అసత్య విద్వేష ప్రచారాలను ఎండగాడుతూ ప్రజలలో చైతన్యం కలిగించాలని లౌకికవాదాన్ని మతసామరస్య విధానాలను ముందుకు తీసుకువెళ్లాలని,ఆవాజ్ ఈ కృషిని పెద్ద ఎత్తున చేస్తుందన్నారు,పేదరికం నిరుద్యోగ,నిరక్షరాస్యత ఇబ్బంది పడుతున్న మైనార్టీలకు రాజ్యాంగ హక్కులను కోసం ప్రభుత్వం నుండి రావాల్సిన సహాయ సహకారాల కోసం ఆవాజ్ పనిచేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆవాజ్ కమిటీ సభ్యులు మహమ్మద్ అబ్బాస్,జబ్బార్,మధుసూదన్ బాబు,మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ యూసుఫ్,గ్రంథాలయ చైర్మన్ నీలి శ్రీనివాసులు,పట్టణ అధ్యక్షుడు మహమ్మద్ ఇసాక్, గోనుపాడు శ్రీనివాస్ గౌడ్, పెద్దపల్లి అల్వాల రాజశేఖర్ రెడ్డి,గట్టు గౌస్,మా బాషా, కౌసర్ బేగ్,పటేల్ శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

## ప్రజాసేవే తమ లక్ష్యం.

### - విజయవంతంగా ముగిసిన సుంకిరెడ్డి కంటి వైద్య శిబిరం.





**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** ప్రజాసేవే తమ లక్ష్యమని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు. కల్వకుర్తి పట్టణంలోని సికేఆర్ గార్డెన్లో ఐక్యత ఫౌండేషన్, శంకర నేత్రాలయ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం 9వ రోజు విజయవంతంగా ముగిసింది. తొమ్మిది రోజులుగా దాదాపు 6000 మందికి పైగా వైద్య శిబిరాన్ని సందర్శించగా 4400 మందికి ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు, అందులో మూడువేల మందికి ఉచితంగా కంటి అద్దాలను పంపించేశారు. నిరుపేద కుటుంబాలకు చెందిన 153 మందికి ఉచిత కంటి శుక్లాల ఆపరేషన్ల ను డాక్టర్లు విజయవంతంగా పూర్తి చేశారు, ఈ ఉచిత కంటి వైద్య శిబిరం ముగింపు కార్యక్రమానికి సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ గత సంవత్సర కాలంగా నియోజకవర్గంలో ఉచిత కంటి వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామని సుంకిరెడ్డి తెలిపారు, మొదటగా ఏర్పాటు చేసిన కంటి వైద్య శిబిరానికి వచ్చిన ప్రజల స్పందన తెలుసుకొని నియోజకవర్గ వ్యాప్తంగా ఈ కంటి శస్త్ర చికిత్స శిబిరాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు, చాలా మంది నిరుపేదలు ఆర్థిక సమస్యలతో కంటి ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారని,వారికి పెద్ద ఎత్తున అవగాహన కల్పిస్తూ అవసరమైన వారికి ఉచిత అద్దాలు పంపిణీ చేస్తూ,నిరుపేదలకు ఉచిత కంటి శుక్లాల ఆపరేషన్లు చేస్తూ వారికి చూపుకి భరోసానిచ్చే విధంగా ముందుకు సాగుతున్నామన్నారు, కంటి వైద్య శిబిరానికి హాజరైన ప్రతి వ్యక్తికి దాదాపు కంటి సమస్యను తీర్చే ప్రయత్నం చేశామని, ఈ సేవలను ఇలాగే కొనసాగిస్తూ నియోజకవర్గంలోని మిగతా మండలాల్లో కూడా ఉచిత కంటి వైద్య శిబిరాలు ఏర్పాటు చేసే ప్రయత్నం చేస్తామని సుంకిరెడ్డి రాఘవేంద్ర రెడ్డి పేర్కొన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరాలను ప్రజలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు, ఈ కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ సభ్యులు శ్రీరాములు, నరేందర్ గౌడ్, యూసుఫ్, గణేష్, రఘు, యాదయ్య, కొండల్, శేఖర్, రమేష్ నాయక్, శ్రీపతి, రాఘవేందర్, నాగిల్ల శివ, శ్రీను, కళ్యాణ్, మల్లేష్, భాస్కర్ ఉన్నారు.

## బీసీ కులాల 42 శాతం రిజర్వేషన్ కు చట్టబద్దత కల్పించాలి

### - మహబూబ్నగర్ బిజెపి జిల్లా నాయకులు రాజును కలిసిన రాములు యాదవ్



**కొత్తకోట రూరల్ మేజర్ న్యూస్:** కులగణన ప్రక్రియ పూర్తి చేయడంతో పాటు జనాభా దామాషా ప్రకారం బీసీలకు విద్య, ఉద్యోగాలు, రాజకీయ రంగంలో రిజర్వేషన్లు పెంచే వరకు తమ ఉద్యమం కొనసాగుతుందని బీసీ కులాల ఐక్యవేదిక కన్వీనర్ గౌనికడి రాములు యాదవ్ స్పష్టం చేశారు. జన గణనతో పాటు కుల గణన చేపట్టినంత మాత్రాన బీసీలకు రిజర్వేషన్లు దక్కవని, అందుకు అనుగుణంగా కేంద్రం నిర్ణయం తీసుకోవాలన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి 42 శాతం బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలని అఖిలపక్ష పార్టీలు, బీసీ ఉద్యమ నేతలను తీసుకుని ప్రధాని మోదీని కలవాలని విజ్ఞప్తి చేశారు. కుల గణన నిర్ణయంతో తాము పాక్షిక విజయం సాధించామని.. విద్య, ఉద్యోగాలు, రాజకీయాల్లో బీసీలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లను పెంచినపుడే బీసీ ఉద్యమానికి సంపూర్ణ విజయం సాధించినట్లు అవుతుందన్నారు. బీసీ రిజర్వేషన్ల చట్టబద్దత ఉద్యమానికి మద్దతుగా ఈ నెల 19న కొత్తకోట పట్టణ కేంద్రంలో దేవర కద్ర నియోజకవర్గం స్థాయిలో బీసీ కులాల భవిష్యత్తు కార్యాచరణ పై బీసీ నేతలు, ప్రజా ప్రతినిధులతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలోవిష్ణు వర్ధన్ గౌడ్ మాజీ సర్పంచ్ మద్దూర్, బాల చంద్రుడు పద్మశాలి సంఘం, మనోహర్ నాయి బ్రాహ్మణ సంఘం, మహేష్ వాల్మీకి సంఘం తదితరులు పాల్గొన్నారు.

## వారణాసి కల్పన ఆధ్వర్యంలో ఘనంగా గోరింటాకు కార్యక్రమం



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** బిజెపి మాజీ మహిళ మోర్చా అధ్యక్షురాలు వారణాసి కల్పన ఆధ్వర్యంలో 28వ వెంగళరావు నగర్ లో గోరింటాకు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు కాలనీ మహిళలతోకలిసి పార్కు నందు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారణాసి కల్పన మాట్లాడుతూ ఆషాడ మాసం వచ్చింది అంటేనే మహిళలకు గోరింటాకు పెట్టుకోవడం చాలా ఇష్టపడతారు గోరింటాకు పెట్టుకోవడం వల్ల సైంటిఫిక్ గాను ఆధ్యాత్మికంగానూ చాలా ఉపయోగాలు ఉన్నాయి వేడిని తగ్గిస్తుంది గోరింటాకు పెట్టుకుంటే గర్భాశయం వ్యాధులు తగ్గుతాయి గోళ్ళకు పెట్టుకోవడం వల్ల అనేక రోగాలు తగ్గుతాయి గౌరీదేవికి గోరింటాకు పెట్టుకోవడం ఇష్టమని అందుకే గోరింటాకు అంటే ఇష్టపడని మహిళలు ఉండరు గోరింటాకు మహిళలందరూ కలిసి చేసుకోవడం వల్ల ఐక్యత స్నేహ భావన పెంపొందుతుందనీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా అధ్యక్షురాలు అశ్విని రాధ ఉపాధ్యక్షురాలు సుమిత్రమ్మ కాలనీ మహిళలు పాల్గొన్నారు.

## మండల రెడ్డి సేవా సమితి అధ్యక్షులుగా చీరల సుధాకర్ రెడ్డి



**ధన్వాడ మేజర్ న్యూస్ :** ధన్వాడ మండలం రెడ్డి సేవాసమితి కార్యవర్గం ఎన్నికలు ఆ సంఘం జిల్లా అధ్యక్షులు వై వెంకట రామారెడ్డి, నాయకులు రాఘవేందర్ రెడ్డి, చిట్టెం మాధవరెడ్డి సారధ్యంలో ఆదివారం నాడు వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఏకగ్రీవంగా జరిగాయి. మండల రెడ్డి సేవా సమితి అధ్యక్షులుగా చీరల సుధాకర్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా టీ దామోదర్ రెడ్డి, ఏ గోపాల్ రెడ్డి, అనంతరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా వై సుదర్శన్ రెడ్డి సంయుక్త కార్యదర్శిగా రఘువీరా మనోహర్ రెడ్డి కోశాధికారిగా టీ నాగిరెడ్డి ఎన్నికయ్యారు.సలహాదారులుగా ఆర్ వెంకట్ రెడ్డి, గూడూరు సుదర్శన్ రెడ్డి, సంజీవరెడ్డి తదితరులు ఎన్నికయ్యారు.

## బహుజన్ సమాజ్ పార్టీ నూతన కమిటీ ఎన్నిక...



**కోస్గి మేజర్ న్యూస్:** కొడంగల్ నియోజకవర్గ బహుజన సమాజ్ వాదీ పార్టీ నూతన కమిటీ ఎన్నికను నిర్వహించినట్లు బీఎస్పీ నియోజకవర్గ ఇంచార్జి ఇసువప్ప తెలిపారు. ఆదివారం కోస్గిలో వికారాబాద్ జిల్లా ఇంచార్జీ సయ్యద్ అమీర్,నారాయణపేట జిల్లా అధ్యక్షుడు నరేందర్ ముదిరాజ్ సమక్షంలో నూతన కమిటీ ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. కమిటీ నూతన అధ్యక్షుడు గా ఎర్ర క్రిష్ణ, ఉపాధ్యక్షులుగా బుస్స మహేశ్, ప్రధాన కార్యదర్శిగా బొంబాయి తిమ్మప్ప, సహాయ కార్యదర్శి పోలేపల్లి హరికృష్ణ, కోశాధికారి డబ్బు శివ, మరియు బహుజన్ వాలంటరీ ఫోర్స్ కన్వీనర్ గా అభిషేక్ లను ఎన్నుకున్నారు. ఈ కమిటీ మహాత్మా జ్యోతి రావ్ పూలే, డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్, కాన్షిరామ్ ల ఆలోచన విధానంతో పని చేస్తూ తెలంగాణ రాష్ట్రంలో బహుజన రాజ్యం రావడానికి గ్రామాలలో ప్రజలను చైతన్యం చేయడానికి నిరంతరం కృషి చేస్తుందని బీఎస్పీ నియోజకవర్గ ఇంచార్జి ఇసువప్ప తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండ గడుతూ ప్రజల తరపున పోరాటాలు చేస్తుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో బీఎస్పీ మహబూబ్ నగర్ జిల్లా ఉపాధ్యక్షులు కిందింటి కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ గెల్వలాంబ మాత ఆలయ హుండీ లెక్కింపు



**వంగూరు మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని శ్రీ గెలువలాంబ మాత ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం హుండీ లెక్కింపును నిర్వహించారు. అమ్మవారి సంవత్సరం హుండీ ఆదాయం 81500 రూపాయలు రావడం జరిగింది. అదేవిధంగా వచ్చే నెలలో 13వ తేదీ నుండి 17వ తేదీ వరకు నిర్వహించే శ్రీ గెల్వలాంబ మాత బ్రహ్మోత్సవాల సందర్భంగా టికెట్లు టెంకాయలు లడ్డు వేలాన్ని నిర్వహించారు. టికెట్ల వేలంలో భాష మౌని కృష్ణ 171000 రూపాయల కు దక్కించుకోగా అందుగుల లక్ష్మీనారాయణ కొబ్బరికాయల వేలంలో 66000 రూపాయలకు లడ్డూ వేలంలో 30500 రూపాయలకు దక్కించుకున్నాడు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ నకినమోని శేఖర్ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే జిఎంఆర్ సమక్షంలో సైస్ కవిరాజ్ జన్మదిన వేడుకలు



**చిన్న చింతకుంట. మేజర్ న్యూస్ :** చిన్న చింతకుంట మండల పరిధిలోని ఉంద్యాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు సైస్ కవిరాజు జన్మదిన వేడుకలు దేవరకద్ర నియోజకవర్గం శాసనసభ్యులు జి మధుసూదన్ రెడ్డి. కవితమ్మ దంపతుల సమక్షంలో హైదరాబాద్ లోని ఎమ్మెల్యే నివాస గృహంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కాంగ్రెస్ యువ నాయకులు సైస్ కవిరాజు జన్మదిన వేడుకల కేకును ఎమ్మెల్యే కట్ చేసి తినిపించారు అనంతరం జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీ పీ పి సి ఆర్గనైజేషన్ సెక్రటరీ అరవింద్ కుమార్ రెడ్డి నాగిరెడ్డి లాల్ కోట మైనార్టీ నాయకుడు మోయిన్,ఖాజా .శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# 42 శాతం బీసీ రిజర్వేషన్లు బీసీలకు వరం..

- కోస్గిలో ముఖ్యమంత్రి చిత్ర పటానికి పాలాభిషేకం...
- చరిత్రలో నిలిచిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి..
- పలు గ్రామాలలో బీసీ సంఘాల నాయకులు,కాంగ్రెస్ పార్టీ నాయకుల సంబరాలు..



**కోస్గి మేజర్ న్యూస్:** రిజర్వేషన్లు పై తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గం తీసుకున్న నిర్ణయం బీసీలకు వరం లాంటిదని కాంగ్రెసు పార్టీ నాయకులు,బీసీ సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆదివారం కోస్గి పట్టణ కేంద్రంలోని శివాజీ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు.మండలపార్టీ అధ్యక్షుడు రఘువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని లభిషేకం నిర్వహించారు.ఈసందర్బంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వార్ల విజయ కుమార్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయం పట్ల యావత్తు తెలంగాణ బీసీలు హర్షిస్తున్నారని అన్నారు.కాంగ్రెస్ పార్టీ తీసుకునే ఏ నిర్ణయమైన బడుగు బలహీన వర్గాల ప్రజలకు మేలు చేసేవిదంగా ఉంటుందని ఆయన అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం బీసీల పక్షపతిగా వుంటూ,వారి అభివృద్దే ప్రధానంగా పనిచేస్తుందని అన్నారు.దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం పట్ల బీసీలు రేవంత్ రెడ్డి పాలన పట్ల సంతోషంగా ఉన్నారని అన్నారు.అనంతరం సింగిల్ విండో వైస్ చైర్మన్ వేణుగోపాల్ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి బీసీల గొంతుకగా,వారి అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రత్యేక ఆర్డినెన్స్ ద్వారా బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికలలో అవకాశం కల్పించడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని యావత్తు బీసీలు తమ గుండెల్లో చిరస్థాయిగా నిలుపుకుంటారని అన్నారు.ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నకిష్టప్ప, నాగులపల్లి శ్రీనివాస్, తుడుం శ్రీనివాస్, నాగులపల్లి నరేందర్, ఓంప్రకాశ్, భీంరెడ్డి, టెంట్ నర్సిములు, బెందూరి రాములు, బాలేష్, దేవేందర్, హాజీ, విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

## కరాటేతో ప్రతి ఒక్కరికీ ఆత్మరక్షణ.. విద్యార్థులకు కరాటే బెల్టుల అందజేత..



మక్తల్ మేజర్ న్యూస్ : మాస్టర్ బుడోకాన్ కరాటే డు స్పోర్ట్స్ ఆధ్వర్యంలో మక్తల్ పట్టణంలోని బాలల ఉన్నత పాఠశాల గ్రౌండ్ ఆవరణలో ఆల్ ఇండియా చీఫ్, ఎగ్జామినర్ సయ్యద్ ఇస్మాయిల్, ఇన్స్ ట్రక్టర్ బ్లాక్ బెల్ట్ టు డాన్ మహమ్మద్ ఆరిఫ్ ఆధ్వర్యంలో కరాటే బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ ను విజయవంతంగా నిర్వహించారు. సుమారు 50 మందికి పైగా విద్యార్థులు కరాటే గ్రేడింగ్ టెస్టులో పాల్గొనగా... పదిమందికి ఎల్లో బెల్ట్, పదిమందికి ఆరెంజ్ బెల్ట్, 8 మందికి బ్లూ బెల్ట్, ఇద్దరికీ మెరూన్ బెల్ట్, బ్రౌన్ బెల్ట్ ఆరు మందికి, చివరగా అత్యున్నతమైన బ్లాక్ బెల్ట్ ను 14 మందికి అందజేశారు. ఈ సందర్భంగా మాస్టర్ సయ్యాద్ ఇస్మాయిల్ మాట్లాడుతూ... కరాటే కేవలం ఆత్మ రక్షణకు మాత్రమే వినియోగించాలని, కరాటే తో శారీరక మానసిక ఆరోగ్యాన్ని పొందవచ్చని సూచించారు. ప్రతి ఒక్కరూ తమకు తెలిసిన కరాటే నైపుణ్యాన్ని ఇతరులకు నేర్పించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ కరాటే నేర్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ మాస్టర్ ఇస్మాయిల్, హమీద్, విద్యార్థుల తల్లిదండ్రులు బలరాం, హన్మంతు, తదితరులు పాల్గొన్నారు.

## ముస్తాపేట గ్రామస్తుల దాహార్తిని తీర్చేందుకు కృషి: రాజ్ కుమార్ రెడ్డి

- నూతన బోరు కోసం రూ.15వేల చెక్కు అందజేత



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** దామరగిద్ద మండల పరిధిలోని ముస్తాపేట గ్రామంలో ఉన్న మంచినీటి బోరు చెడిపోయింది. నూతన బోరు కొనుగోలు చేయడానికి గాను రూ.15వేల చెక్కును ఆదివారం నారాయణపేటలో భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ముస్తాపేట గ్రామంలో తాగునీటి బోరు చెడిపోయిందని ఇటీవల గ్రామస్తులు తన దృష్టికి తీసుకొచ్చారని తెలిపారు. నూతన బోరు కొనుగోలు కోసం రూ.15 వేలను అందజేయడం జరిగిందని పేర్కొన్నారు. రాజ్ కుమార్ రెడ్డికి ధన్యవాదాలు: అంజిలయ్య గౌడ్ ముస్తాపేట గ్రామంలో ఉన్న తాగునీటి బోరు ఇటీవల చెడిపోయిందని, నూతన బోరు కొనుగోలు కోసం సహకరించాలని కోరుతూ అంజిలయ్య గౌడ్ ఇటీవల భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డిని కలిసి విన్నవించడం జరిగిందని అన్నారు. అడిగిన వెంటనే ప్రజల దాహార్తిని తీర్చుడానికి, నూతన బోరు కోసం రూ.15వేలను అందజేయడం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు సిద్దప్ప, లాలప్ప, ఫౌండేషన్ సభ్యులు గడ్డం తిప్పన్న, మధుసూదన్ రెడ్డి, గోపాల్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, హన్మంతు ముదిరాజ్, వై.సంతోష్, శివరాజ్, నర్సింహనాయుడు, ఎం.సంతోష్, నర్సింహ, నాగురావు, అశోక్, కృష్ణ యాదవ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం చిత్రపటానికి పాలభిషేకం

- స్థానిక ఎన్నికల్లో బీసీలు తమ సత్తా చాటాలి
- మద్దూర్ లో బీసీ సంఘాల నాయకులు సంబరాలు



**మద్దూర్ మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గం తీసుకున్న నిర్ణయం బీసీలకు వరం లాంటిదని మండల కాంగ్రెస్ పార్టీ లీడర్స్,బీసీ సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం మద్దూర్ మున్సిపాలిటీ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం నిర్వహించారు.ఈ సందర్బంగా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయం పట్ల యావత్తు తెలంగాణ బీసీలు హర్షం వ్యక్తం చేస్తున్నామని అన్నారు.కాంగ్రెస్ పార్టీ తీసుకునే ఏ నిర్ణయమైన బడుగు బలహీన వర్గాల ప్రజలకు మేలు చేసేవిదంగా ఉంటుందని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం బీసీల పక్షపతిగా వుంటూ,వారి అభివృద్దే ప్రధానంగా పనిచేస్తుందని పేర్కొన్నారు.దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం పట్ల బీసీలు సంతోషంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, బీసీ సంఘాల నాయకులు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తిరుమల తిరుపతి దేవస్థానం ట్రస్ట్ నందు అన్న ప్రసాద కార్యక్రమం





**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలోని ప్రభుత్వం ఆసుపత్రిలో నందు ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి జన్మదిన సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో తిరుమల తిరుపతి దేవస్థానం ట్రస్ట్ నందు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. బండ్ల జ్యోతి చేతుల మీదుగా అన్నదాన కార్యక్రమం ప్రారంభించి వడ్డించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ సంఘాలు ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డికి పాలాభిషేకం



**ఉప్పునుంతల మేజర్ న్యూస్:** వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ప్రభుత్వం నిర్ణయించడంతో ఉప్పునుంతల పోచమ్మ చౌరస్తాలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి బీసీ సంఘాల ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ నాయకులు పెబ్బేటి నిరంజన్, బీసీ సెల్ అధ్యక్షులు మడ్డి తిరుపతయ్య గౌడ్ తాడూరు మాజీ సర్పంచ్ చంద్ర గౌడ్,మాజీ ఎంపిటిసి తిరుపతయ్య యాదవ్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు నరేష్ యాదవ్ శేఖర్ గౌడ్,మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మేడమోని భాస్కర్,మాజీ సర్పంచ్ లింగయ్య గారు కాంగ్రెస్ పార్టీ నాయకులు బిసి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### రామన్ పాడ్ గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన మదనాపురం మండల కాంగ్రెస్ నాయకులు



**మదనాపురం మేజర్ న్యూస్:** మదనాపురం మండలం రామన్ పాడ్ గ్రామంలో మధుసూదన్ రెడ్డి ఆదేశానుసరం రామన్ పాడ్ గ్రామము లో లబ్ధిదారురాలు తిరుపతమ్మ కు చెక్కు అందజేసిన గ్రామ ఇంచార్జ్ వడ్డె రాములు, మహదేవన్ గౌడ్ గ్రామ పార్టీ అధ్యక్షులు ఖదీర్ లుసామాన్య ప్రజానీకానికి అందుబాటులో వైద్యం ప్రజాపాలన లో ప్రజలకు మధ్య వర్ధులతో ప్రమేయం లేకుండా సి యం రిలీఫ్ ఫండ్ వర్తింపజేస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఈ కార్యక్రమం లో రాష్ట్ర కాంగ్రెస్ మైనార్టీ కార్యదర్శి అంజాద్ అలీ, శ్రీధర్ రెడ్డి , యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి టి రమేష్, సురేందర్ గౌడ్, నర్సిములు గౌడ్,కుర్మన్న, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నపై హత్యాయత్నాన్ని తీవ్రంగా ఖండించిన బీసీ పొలిటికల్ వనపర్తి జిల్లా ఉపాధ్యక్షులు గుడూషా



**కొత్తకోట రూరల్ మేజర్ న్యూస్:** ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పై హాత్యాయత్నంతో పాటు ఆయన క్యూ న్యూస్ కార్యాలయం పై దాడిచేసి ఫర్నిచర్ తో పాటు కంప్యూటర్లను ధ్వంసం చేసిన బిఆర్ఎస్ నాయకురాలు ఎమ్మెల్సీ కవితకు సంబంధించిన జాగృతికి చెందిన వ్యక్తులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని బీసీ పొలిటికల్ వనపర్తి జిల్లా ఉపాధ్యక్షులు గుడూషా డిమాండ్ చేశాడు. బీసీ నాయకులంతా రాజకీయంగా చైతన్యమై ఈరోజు రాజ్యాధికారం కొరకు బలంగా బీసీ భావజాలం వ్యాపింప చేస్తున్న ఈ తరుణంలో బీసీ నాయకులపై దాడులు చేస్తే ఉపేక్షించేది లేదని, ఈరోజు బలంగా బీసీ వాదాన్ని వినిపిస్తున్న ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న లాంటి వ్యక్తులపై ఇలాంటి దాడులు చేస్తే చూస్తూ ఊరుకునే ప్రసక్తి లేదని ఆయన అన్నాడు. కవిత ఎమ్మెల్సీ పదవిని వెంటనే రద్దు చేయాలని అదేవిదంగా జాగృతి సంస్థను నిషేధించాలని దాడికి పాల్పడిన వారిని కటినంగా శిక్షించాలని ఆయన కోరారు. ఇలాంటి దాడులు చేసి బీసీ వాదాన్ని,బీసీ నాయకులను భయపెట్టాలని చూస్తే ఊరుకునే పరిస్థితిలో బీసీ సమాజం లేదని గుడూషా అన్నాడు.

# యాసంగి సీజన్ బోనస్ పైసలు పడలే...!

**- బీజేపీ ఉమ్మడి మండల అధ్యక్షులు నల్లే నర్సప్ప**



**కృష్ణ మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ పాలనలో రైతులకు చేయూత కరువైందని యాసంగి సీజన్ 2024-25 లో రైతులకు వేయాల్సిన బోనస్ ను బోగస్ చేసింద్రని బీజేపీ ఉమ్మడి మండల అధ్యక్షులు నల్లే నర్సప్ప ఆరోపించారు. ఆదివారం పత్రిక సమావేశంలో ఆయన మాట్లాడుతూ సన్నరకం వడ్లు పండించిన రైతులకు ప్రోత్సాహకంగా ప్రభుత్వం అందిస్తానన్న బోనస్ రైతుల ఖాతాల్లో జమకాలేదని విమర్శించారు. ప్రభుత్వం క్వింటాల్ కు రూ.500 బోనస్‌గా అందిస్తామని ప్రకటించడంతో ఈ యాసంగిలో రైతులు అధిక విస్తీర్ణంలో సన్నరకం వరినే సా గు చేశారు. అయితే యాసంగిలో సన్నరకం ధాన్యం పండించి ప్రభుత్వం ఏర్పాటు చేసినా ధాన్యం కొనుగోలు కేం ద్రాల్లో విక్రయించినప్పటికి నేటికీ సుమారు 3 నెలలు కావస్తున్న రైతులకు బోనస్ పైసలు అందలేదని మండిపడ్డారు. వానకాలం సీజన్ ఆరంభమైనా పెట్టుబడి సాగుకు బోనస్ అందకపోవటంతో కర్షకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి స్థానిక సంస్థల ఎన్నికలపై ఉన్న ధ్యాస రైతులపై లేదని ఆయన విమర్శించారు. గత సీజన్లో అన్నదాతలకు రైతు భరోసా తూతూ మంత్రంగా వేసి చేతుల దులుపుకుని ఇప్పుడు స్థానిక ఎన్నికల పేరిట రైతు భరోసా పూర్తిస్థాయిలో సూమారు 2 వారాల్లో రైతుల ఖాతాలో జమ చేయడం విడ్డూరమన్నారు. అదేవిధంగా పలు ఆంక్షలు విధించింది రెండు లక్షల రైతురుణమాఫీ పూర్తిస్థాయిలో రైతులకు చేయలేదని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ముందు చూపు ఆలోచన లేదని ఖరీఫ్ సీజన్ కు సరిపడా యూరియా అందుబాటులో ఉంచకుండా యూరియా కొరతను సృష్టించి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గత రోజులను గుర్తు చేస్తుందని ఆయన ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్న ఇచ్చిన హామీలో అనేక కోర్రిలు పెట్టి రాష్ట్ర ప్రజలను ఆగం చేసింద్రని వాపోయారు. యాసింగ్ సీజన్ బోనస్ ను బోగస్ చేసి, 50 శాతం రైతు రుణమాఫీ చేయకుండా మాఫిని ఎగ్గొట్టి, రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని ఉమ్మడి మండల అధ్యక్షులు విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉంటే ఇచ్చిన హామీ మేరకు యాసంగి వరికి బోనస్ ను వెంటనే రైతుల ఖాతాలో జమ చేసి, మిగిలిపోయిన రైతులకు రెండు లక్షల సంపూర్ణ రుణమాఫీ చేయలన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రస్తుతం ఖరీఫ్ వ్యవసాయ సీజన్ కు సరిపడా యూరియాను రైతులకు అందుబాటులో ఉంచి సబ్సిడీలో రైతులకు అందించాలని ఆయన తెలిపారు. లేని పక్షంలో బిజెపి తరుపున రైతులతో కలిసి నిరసనలు, రాస్తారోకోలు, ధర్నాలతో పాటు ఉద్యమాలు చేస్తామన్ని బీజేపీ ఉమ్మడి మండల అధ్యక్షులు నర్సప్ప హెచ్చరించారు.

# తీన్మార్ మల్లన్నపై జరిగిన దాడిని ఖండిస్తున్నాం !

**- బి సి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు**

**- నాగనమోని చెన్నరాములు ముదిరాజ్**



**కొత్తకోట రూరల్ మేజర్ న్యూస్:** హైదరాబాదులోని తీన్మార్ మల్లన్న న్యూస్ ఆఫీస్ పై తెలంగాణ జాగృతి గుండాలు చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం, తీన్మార్ మల్లన్న పై దాడి చేసి రక్తపాతాన్ని సృష్టించిన తెలంగాణ జాగృతి గుండాలను వెంటనే అరెస్ట్ చేయాలి ఈ దాడికి కారకురాలైన ఎమ్మెల్సీ కవితను అరెస్ట్ చేయాలి మరియు ఎమ్మెల్సీ పదవి నుండి బర్తరఫ్ చేయాలి ! బీసీల గొంతుకై, బహుజన ఆశాదీపమై క్యూ న్యూస్ వేదికగా బీసీలకు బహుజనులకు జరుగుతున్న అన్యాయాన్ని లెక్కలతో సహా ఎండగడుతున్న తీన్మార్ మల్లన్న సహించలేకనే తెలంగాణ జాగృతి నేత ఎమ్మెల్సీ కవిత దాడి చేయించిందని ఈ దాడిని అగ్రకులాలు బీసీలపై చేసిన దాడిగా గుర్తిస్తున్నామని వెంటనే ఎంఎల్సి కవిత తీన్మార్ మల్లన్న క్షమాపణ చెప్పి మరోసారి ఇలాంటి హింసాత్మక చర్యలకు పూనుకోవాలని హామీ ఇవ్వాలని కల్వకుంట్ల కవితలు హెచ్చరిస్తున్నాము . బీసీలు శాంతియుతంగా జనాభా దామాషా ప్రకారం ఎవరితో వారు అంతా అనే శుత్రీకరణతో 42 శాతం రిజర్వేషన్ సాధన కోసం ఉద్యమిస్తుంటే ఆ ఉద్యమానికి నాయకత్వం వహిస్తున్న తీన్మార్ మల్లన్న అణచివేస్తే బీసీ ఉద్యమం అణిగిపోతుందని ఆలోచించడం తెలివి తక్కువ తనం ఏది ఏమైనా బీసీల ప్రజాస్వామ్య హక్కుల కోసం పోరాడుతున్న తీన్మార్ మల్లన్న పై ఈ విధంగా భౌతికంగా దాడి చేయడం హింసాత్మక చర్యలకు పూనుకోవడం ప్రజాస్వామ్య విధానానికి విరుద్ధం కాబట్టి ఎమ్మెల్సీ కవితలు వెంటనే అరెస్ట్ చేసి చట్టరీత్యా చర్య తీసుకోవాలని ఎమ్మెల్సీగా బర్త్ చేయాలని బీసీ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ తరపున డిమాండ్ చేస్తున్నాం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం. ఈరోజు వనపర్తి పట్టణంలోని రాజీవ్ చౌక్ లో బీసీఎఫ్ మరియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో తీన్మార్ మల్లన్న పై జరిగిన దాడిని ఖండిస్తూ నిరసన ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది . తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీసీలందరూ ఇదేవిధంగా స్పందించి తీన్మార్ మల్లన్న పై జరిగిన దాడిని తీవ్రంగా వ్యతిరేకించాలని కోరుతున్నాం. మాజీ ఎంపీటీసీ బీసీ నాయకులు వసంతం సుబ్బయ్య మాట్లాడుతూ పది సంవత్సరాలుగా తెలంగాణ మీద పడి దోచుకుతున్నది సరిపోక బీసీలను అవమానపరిచే అగౌరవపరిచి రాజ్యాధికారానికి దూరంగా ఉంచి కక్ష సాధించిన టిఆర్ఎస్ ప్రభుత్వం దొరల ప్రభుత్వం ఇప్పుడిప్పుడే ముసలి కన్నీరు కారుస్తూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని బూటకపు ఉద్యమాలను నిర్వహిస్తూ బీసీలపై కపట ప్రేమను ప్రదర్శిస్తున్న ఎమ్మెల్సీ కవిత ఈ విధంగా రెచ్చిపోయి ప్రజాస్వామ్య వ్యతిరేకంగా బీసీల కోసం పోరాడుతున్న తీన్మార్ మల్లన్న పై దాడి చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నాం ఎమ్మెల్సీ కవితను వెంటనే అరెస్ట్ చేయాలని తీన్మార్ మల్లన్న న్యూస్ కార్యాలయం పై దాడి చేసిన జాగృతి గుండాలను వెంటనే అరెస్ట్ చేయాలని ఎమ్మెల్సీ కవితను పదవి నుండి బర్తడే విషయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కే వెంకటేశ్వర్లు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం రామన్ గౌడ్ మాజీ ఎంపీటీసీ రాష్ట్ర కార్యదర్శి ఏర్పుల తిరుపతయ్య, బి సి ఎఫ్ జిల్లా అధ్యక్షులు పెళ్లి విల్లా తిరుపతయ్య యాదవ్, జిల్లా అధికార ప్రతినిధి అక్కల నాగరాజుగౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు వి సురేందర్ బాబు, రాష్ట్ర నాయకులు పుట్టపాకుల బాలస్వామి, ఎంపీటీసీల సంఘం, టీడీపీ రాష్ట్ర నాయకులు పొట్టినేని గోపాలకృష్ణ నాయుడు, కల్మూరి వెంకటేశు, మిద్దె నాగేష్ కళాకారులు, గంధం రాములు మాదిగ ఏదుట్ల విష్ణు, యూసఫ్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ , మైనార్టీలకు ఓటు చైతన్యంతోనే రాజ్యాధికారం దక్కుతుంది: ఏ భగవంతు గౌడ్

**- (రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ ,బిసి, మైనార్టీల రాష్ట్ర ఉపాధ్యక్షులు )**

**- గద్వాల కృష్ణ,మాదిగ (ఉద్యోగుల సమైక్య జాతీయ ఉపాధ్యక్షులు)**



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** ఆదివారం రోజు ఉదయం వనపర్తి పాలిటెక్నిక్ కళాశాల ఆవరణ నందు , మాది ఉద్యోగుల సమైక్య వనపర్తి జిల్లా కమిటీ మరియు బీసీ, ఎస్సీ ,ఎస్టీ మరియు మైనార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏ భగవంతు గౌడ్ మరియు బోరెల్లి వెంకటయ్య ఆధ్వర్యంలో ఇటీవల వనపర్తి జిల్లా ఎస్సీ, ఎస్టీ, విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్లుగా ఎన్నికైనటువంటి ఎడవల్లి వీరప్ప, విశ్వం బాబు, రామచంద్రయ్య,మరియు గౌరగల్ల వెంకటేష్,లను శాలువా పూలమాలతో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా గద్వాల కృష్ణ,మరియు ఏ భగవంతు గౌడు,మాట్లాడుతూ రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టి, బీసీ, మైనార్టీ వర్గాలు తెలంగాణ రాష్ట్రంలో నూటికి 85% జనాభా ఉన్నప్పటికీ ఆర్థిక స్వాలంబన, ఓటు చైతన్యం మరియు రాజకీయ చైతన్యం లేకపోవడం వలనే నేటికీ ఈ రాష్ట్రంలో పాలితులుగానే ఉన్నామే తప్ప పాలకులుగా ఎదగలేకపోతున్నారని తెలియజేశారు. అటు పక్క రాష్ట్రాలు తమిళనాడు ,కర్ణాటక , బీహార్, లో ఉన్నటువంటి బీ.సీలు రాజకీయ చైతన్యం వల్ల పరిపాలకులుగా ఎదిగారని గుర్తు చేశారు. ఇప్పటికన్నా రాష్ట్రంలో ఉన్నటువంటి ఎస్సీ ,ఎస్టీ ,బిసి మైనార్టీ వర్గాలు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనలో, కుల వివక్షతను విడనాడి ఐక్యతను కలిగి, విద్యతోపాటు ఆర్థిక స్వాలంబన, ఓటు చైతన్యం, రాజకీయ చైతన్యంతో పాలకులుగా ఎదిగే దిశగా జిల్లా ఎస్సీ ,ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు కృషి చేయాలని కోరారు. విజిలెన్స్ కమిటీ సన్మాన కార్యక్రమంలో గోపాల్పేట మరియు ఎదుల మండల విద్యాధికారి ధ్యారపోగు ప్రభాకర్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు కేశపాగ కేశవులు, జొల్లు నారాయణ, వివిధ బీసీ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు శాఖహరి గా మారాలి : పి స్ స్ ఎం జిల్లా అధ్యక్షులు మహేష్ గౌడ్






**ధన్వాడ మేజర్ న్యూస్ :** ధన్వాడ మండల కేంద్రంలో శాఖ హర ర్యాలీ ఆదివారం నాడు పుర వీధుల గుండా జరిగినది బ్రహ్మర్షి పీతామహా పత్రిజీ ఆశయాలు ప్రతి ఒక్కరు నిర్వహించాలని జిల్లా అధ్యక్షుడు మహేష్ గౌడ్ తెలిపారు. సుమారు 500 మంది పైగా పిరమిడ్ మాస్టర్లు పాల్గొన్నారు. నీటి యాంత్రిక జీవితంలో మానసికంగా దృఢంగా ఉండాలంటే ప్రతి ఒక్కరూ ధ్యానం చేయాలని తెలిపారు. శాఖ ఆహారంలోనే అధిక పోషకాలు ఉన్నాయని తెలిపారు. ఇట్టి కార్యక్రమానికి చిట్టెం మాధవరెడ్డి, బండ్ల ఆంజనేయ రెడ్డి, రాజేందర్ గౌడ్, నారాయణ పెట్, వనపర్తి, ఆత్మకూర్, గద్వాల్, పాలమూరు పెరమిడ్ మాస్టర్స్ ధన్వాడ పిరమిడ్ మాస్టర్లు, నీరటి శ్రీనివాస్ నాయుడు, శైలజ హరినాథ్ రేణుక అనురాధ, సంధ్య ఆంజనేయులు నీలి.బాలరాజు సంద.రాజశేఖర్ తదితర పిరమిడ్ మాస్టర్ల పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత



**ఊట్కూర్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని తిప్రస్ పల్లి గ్రామ శివారులోని, వాగు నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న గున్మకుల హనుమంతు ట్రాక్టర్ ను ఊట్కూర్ పోలీస్ సిబ్బంది పట్టుకొని, కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ రమేష్ తెలిపారు. మండలంలో ఎవరైనా అక్రమంగా ఇసుక రవాణా చేసినట్లయితే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఎస్సై రమేష్ తెలిపారు.

## ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నపై హత్యాయత్నాన్ని ఖండించిన బీసీ సమాజ్.




**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పై హత్యాయత్నంతో పాటు ఆయన న్యూస్ కార్యాలయం పై దాడిచేసి ఫర్నిచర్ తో పాటు కంప్యూటర్లను ధ్వంసం చేసిన టి ఆ ర్ ఎ స్ నాయకురాలు ఎమ్మెల్సీ కవితకు సంబంధించిన జాగృతికి చెందిన వ్యక్తులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి మరియు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు మోడల శ్రీనివాస్ సాగర్ ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశాడు. బీసీ నాయకులంతా రాజకీయంగా చైతన్యమై ఈరోజు రాజ్యాధికారం కొరకు బలంగా బీసీ భావజాలం వ్యాపింప చేస్తున్న ఈ తరుణంలో బీసీ నాయకులపై దాడులు చేస్తే ఉపేక్షించేది లేదని, ఈరోజు బలంగా బీసీ వాదాన్ని వినిపిస్తున్న ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న లాంటి వ్యక్తులపై ఇలాంటి దాడులు చేస్తే చూస్తూ ఊరుకునే ప్రసక్తి లేదని ఆయన అన్నాడు. కవిత ఎమ్మెల్సీ పదవిని వెంటనే రద్దు చేయాలని అదేవిదంగా జాగృతి సంస్థను నిషేధించాలని దాడికి పాల్పడిన వారిని కటినంగా శిక్షించాలని ఆయన కోరారు. ఇలాంటి దాడులు చేసి బీసీ వాదాన్ని,బీసీ నాయకులను భయపెట్టాలని చూస్తే ఊరుకునే పరిస్థితిలో బీసీ సమాజం లేదని శ్రీనివాస్ సాగర్ అన్నాడు.బీసీల పార్టీ వస్తుందని మల్లన్న ప్రకటించిన మరుసటి రోజే ఇలాంటి సంఘటన జరగడం చూస్తే నిజంగా ఇదొక అగ్రవర్ణాల కుట్రగా భావించవలసి వస్తుందన్నాడు.

## మనస్థాపంతో మహిళ ఆత్మహత్య

**నవాబుపేట్ మేజర్ న్యూస్:** భర్త చనిపోయినందుకు జీవితంపై విరక్తితో మహిళ ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని తిమ్మాయపల్లిలో చోటుచేసుకుంది.ఎస్ఐ విక్రమ్ తెలిపిన వివరాల ప్రకారం నారాయణపేట జిల్లా,మరికల్ మండలం,రాకొండ గ్రామానికి చెందిన వలెమోని ఆంజనేయులు కూతురు అరుణ(28)ని మండల పరిధిలోని తిమ్మాయపల్లి గ్రామానికి చెందిన బేరి యాదయ్యకు గత 10సంవత్సరాల క్రితం వివాహం చేశారు.వీరికి 8సంవత్సరాల కుమారుడు కలడు,7సంవత్సరాల క్రితం యాదయ్య అనారోగ్యంతో మృతి చెందాడు,అరుణ గ్రామంలో ఉంటూ కూలి పనులు చేస్తుండేది,భర్త మరణించాడని బాధతో మనస్థాపం చెందిన అరుణ ఆదివారం ఉదయం ఇంటిలోనీ ఫ్యాన్ కు ఉరివేసుకొని చనిపోయింది.తండ్రి తన కూతురు మరణానికి ఎవ్వరి పైన అనుమానం లేదని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ విక్రమ్ తెలిపారు.

# రాజ్యాంగం అమలులో బీజేపీ నిర్లక్ష్యం

### - గద్వాలలో ఆవాజ్ భారీ బహిరంగసభ.
### - ముఖ్య అతిథిగా పాల్గొన్న సుభాషిణి ఆలీ.






**గద్వాల టౌన్ మేజర్ న్యూస్:** భారత రాజ్యాంగంపై బీజేపీ నమ్మకం లేదని అందుకనే రాజ్యాంగం అమలులో నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నదని మాజీ ఎంపీ సుభాషిణి ఆలీ అన్నారు.ఆవాజ్ రాష్ట్ర 3వ మహాసభల సందర్భంగా ఆదివారం జిల్లా కేంద్రంలోని మక్కా మసీదు నుండి ర్యాలీ ప్రారంభించి, పట్టణ పుర విధులలో ర్యాలీ నిర్వహించి, తేరు మైదానంలో ఆవాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతికూర్ రెహమాన్ సభాధ్యక్షతన నిర్వహించిన బహిరంగ సభకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...బిజెపికి రాజ్యాంగం పట్ల నమ్మకం లేదని అందుకే, రాజ్యాంగం స్థానంలో మనుస్మృతి అమలులోకి తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. సీఏఏ, ఎన్ఆర్సి చట్టం వల్ల మైనార్టీ హక్కులకు భంగం కలిగిందని,అందుకనే పరదచాటున ఉన్న మైనార్టీ మహిళలు తమ హక్కుల కోసం రోడ్ల పైకి వచ్చి ఉద్యమాలు చేస్తున్నారని అన్నారు.మైనారిటీ ల దేశభక్తిని ఎవరు గుర్తించవలసిన అవసరం లేదని, తాము భారతదేశ పౌరులమని అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా తమకు సర్వ హక్కులు కల్పించారని అన్నారు.స్వశక్తి తో అన్ని రంగాలలో మహిళలు ముందుకు వెళుతుంటే బీజేపీ మాత్రం మహిళ హక్కులను నిరాకరిస్తున్నదని, విమర్శించారు. రాజ్యాంగం కల్పించిన ప్రజాతంత్ర హక్కులను హరిస్తే తిరగబడతామని హెచ్చరించారు.భేటీ పడవో భేటీ బచావో అంటూ నినాదాలు ఇస్తున్న బీజేపీ తాను అధికారంలో ఉన్న యూపీ బీహార్, మధ్యప్రదేశ్ తదితర రాష్ట్రలలో ఆడ పిలల్లపై జరుగుతున్న అరాచకాలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేసారు. దళిత, ఆదివాసి మహిళలపై దుర్మార్గలు ఆగడం లేదని బీజేపీ అధికారం లో ఉన్న రాష్టాలలో వారి దురాగాతలకు అంతం లేదని విమర్శించారు. ఉత్తరప్రదేశ్ లో యోగి ఆదిత్యనాథ్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆకలి, పేదరికం, నిరుద్యోగం పెరిగిందని వాటి నుండి తప్పించుకోవడానికి మతాన్ని అడ్డం పెట్టుకుంటున్నారని విమర్శించారు. మోడీ అంబానీలు, ఆదానిలకు ఉద్యోగాలు ఇచ్చి, దేశ సహజ వనరులను దోచుకోవడానికి అవకాశం ఇచ్చారని, రైతులు కూలీలకు కార్మిక వర్గాన్ని మాత్రం దోపిడీ పిడనకు గురి చేస్తూ వారిని దోచుకుంటున్నారని విమర్శించారు. తమ ఆర్థిక రాజకీయ దోపిడీని కప్పిపుచ్చుకోవడానికి విద్వేష రాజకీయాలకు ఆజ్యం పోస్తున్నారని విమర్శించారు.రాజ్యాంగాన్ని అంతం చేసి మతోన్మాదాన్ని మనువాదాన్ని అమలు చేయాలని చూస్తున్నారని విమర్శించారు. మనుస్మృతి పుట్టినప్పటి నుండి మరణించే వరకు మహిళలకు హక్కులను నిరకరించిందని అన్నారు. ఎంత పేదరికంలో ఉన్న హక్కులకు భంగం వాటిల్లీతే చూస్తూ ఊరుకోరాదని, ప్రజలు జాగృతం అయి సంఘటిత పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గద్వాల జిల్లా గ్రంథాలయ చైర్మన్ నీలి శ్రీనివాస్, ఆవాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అబ్బాస్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎండీ.జబ్బార్, బి ర్ ఎస్ రాష్ట్ర నాయకులు నాగర్ దొడ్డి వెంకట రాములు, జేఏసీ నాయకులు మధుసూదన్ బాబు, సీపీఎం జిల్లా కార్యదర్శి ఏ. వెంకటస్వామి ఆవాజ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి రహమాతుల్ల, మాజీ కౌన్సిలర్ ఇస్సాక్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా ఉపాధ్యక్షుడు తాహేర్, పాలమూరు అధ్యయన వేదిక ఇక్బాల్ పాషా, పౌర హక్కుల సంఘం జిల్లా అధ్యక్షులు సుభాన్, టీపీఎఫ్ శంకర ప్రభాకర్, బి ఆర్ ఎస్ వి రాష్ట్ర నాయకులు కుర్వ పల్లయ్య, బి ఆర్ఎస్ నాయకులు గంజిపేట రాజు, సీఐటీయూ వివి నరసింహ, ఉప్పేర్ నరసింహ, మహిళా సంఘం నర్మదా, మౌలానా ఫహీం, పాస్టర్ వసంత్ కుమార్, టవర్ మక్బూల్, దౌలత్, గోపాల్ యాదవ్, గాజుల కృష్ణారెడ్డి, గోపాల్ రెడ్డి, ముని, గంధం నాగరాజు, వివిధ సామాజిక ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి సైక్లింగ్ పోటీలను ప్రారంభించిన యస్.ఐ వై.భాగ్యలక్ష్మి రెడ్డి



**మక్తల్ మేజర్ న్యూస్ :** తెలంగాణ సైక్లింగ్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు పి.మల్లారెడ్డి, బి. విజయకాంతరావు ఆదేశాల మేరకు, నారాయణపేట జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బి.గోపాలం ఆధ్వర్యంలో జిల్లా స్థాయి మహిళల , బాలికల సైకిలింగ్ ఎంపికలను,ఆదివారం పట్టణ కేంద్రంలోని మినీ స్టేడియం గ్రౌండ్ నుండి కొత్త గార్లపల్లి రోడ్డులో పది కిలోమీటర్లు రోడ్డు స్పీడ్ సైకిల్ పోటీలను స్థానిక యస్.ఐ వై.భాగ్యలక్ష్మి రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బి. గోపాలం జండా ఊపి సైకిల్ పోటీలను ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి బి. గోపాలం మాట్లాడుతూ...ఈ సైక్లింగ్ పోటీలలో ప్రతిభ కనబరిచిన మహిళలను, బాలికలను ఎంపిక చేసి ఈ నెల చివరి వారంలో హైదరాబాద్ లో జరుగు కేలో ఇండియా సౌత్ జోన్ సైకిల్ జాతీయ స్థాయి పోటీలకు పంపుతామని, ఈ పోటీలలో జిల్లా నలుమూలల నుండి 130 మంది బాలికలు, మహిళలు క్రీడా దుస్తులు, హెల్మెట్ ధరించి పాల్గొన్నారని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు తాన్ సింగ్,జిల్లా కోశాధికారి పిడి బి. రూప, పీఈటీలు అమ్రేష్, దామోదర్, రమేష్, రాఘవేందర్, రాకేష్, సౌమ్య, స్వరూప, పుష్ప, త్రివేణి, మంజుల, ప్రసన్న, లావణ్య, వెన్నెల, శ్రీలత, దేవకమ్మ, అనూష ,దివ్య, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## విద్యుత్ ప్రమాదంలో బాలిక సాజీవ దహనం



**మక్తల్ మేజర్ న్యూస్ :** వాటర్ హీటర్ షార్ట్ సర్క్యూట్ కావడంతో ఇంట్లో మంటలు చెలరేగి 13 ఏళ్ల బాలిక సజీవ దహనమైన సంఘటన పట్టణ కేంద్రంలోని నందిని నగర్ లో ఆదివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నందిని నగర్ కు చెందిన ఈసరి కృష్ణ,సుజాత దంపతులు చిన్నపాటి ఇంట్లో నివాసం ఉంటు మేస్త్రి పని చేస్తూ జీవనాన్ని కొనసాగిస్తున్నారు.ప్రతిరోజు మాదిరిగానే ఉదయం తల్లి దండ్రులు పనుల కోసం బయటకు వెళ్లారు. వారి పెద్ద కుమార్తె భానుప్రియ అలియాస్ భవాని ఇంట్లో ఉండగా చిన్న కూతురు సమీపంలోని పిల్లలతో ఆడుకోవడానికి బయటకు వెళ్ళింది. భానుప్రియకు మతిస్థిమితం అంతంతమాత్రంగానే ఉండి సరిగా కండ్లు కనిపించని భానుప్రియ ఇంట్లోనే ఉండిపోయింది. తల్లిదండ్రులు ఇంట్లోనే వాటర్ హీటర్ ఆన్ చేసి వదిలి వెళ్లి ఉండొచ్చని స్థానికులు అనుమానం వ్యక్తం చేశారు. కరెంటు తిరిగి వచ్చినప్పుడు హీటర్ అధికంగా వేడెక్కి షార్ట్ సర్క్యూట్ కావడంతో ఇంట్లో మంటలు చెలరేగాయి. పరిస్థితిని అర్థం చేసుకోలేని భానుప్రియ ఇంట్లోనే ఉండిపోయి మంటలో చిక్కుకొని సజీవ దహనం అయింది. ఇంటికి కొంత దూరంలో ఆడుకుంటున్న చెల్లెలు ఇంటి వైపు మంటలు వస్తున్నట్లు గమనించి పొరుగు వారికి సమాచారం ఇవ్వడంతో స్థానికులు వచ్చి చూసేలోపు మంటలు అధికమవడంతో ఈలోపే భానుప్రియ మంటలో ప్రాణాలు కోల్పోయినట్లు గుర్తించారు. భానుప్రియ తల్లిదండ్రులకు స్థానికులు సమాచారం ఇవ్వడంతో వారు హుటాహుటిన ఇంటికి రావడంతో అరణ్య రోధాలు మిన్నంటాయి. బాలిక తండ్రి ఈసరి కృష్ణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ వై భాగ్యలక్ష్మి రెడ్డి తెలిపారు.

## నాయకులపై బీజేపీ, సంఘ్ పరివార్ దాడులను ఖండించాలి




**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** నాగోల్, బండ్లగూడ లోని నవ చేతన విజ్ఞాన కేంద్రంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ శిక్షణా తరగతుల సందర్భంగా పాలస్తీనా పై ఇజ్రాయెల్,అమెరికా చేస్తున్న మారణకాండను ఆపాలని డిమాండ్ చేస్తూ నవ చేతన విజ్ఞాన కేంద్రం రోడ్డు ముందు నిరసన కార్యక్రమం చేపడితే, దుష్ట బీజేపీ దాని అనుబంధ సంఘం అయిన బీజేవైఎం దుండగులు అక్రమంగా,దుర్మార్గంగా ఏఐఎస్ఎఫ్ నాయకులను నిరసన చేయకుండా అడ్డుకోవడం అప్రజాస్వామికమని, ప్రజాస్వామ్యయుతంగా నిరసన తెలిపే హక్కును అడ్డుకున్న సంఘ్ పరివార్ దుండగులను అరెస్ట్ చేయాలని అఖిల భారత విద్యార్థి సమైక్య సమితి జిల్లా, కార్యదర్శి ఆదివారం కే. లక్ష్మణ్ తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ,బీజేపీ దాని అనుబంధ సంఘాలు నీచ పన్నాగాలకు తెరలేపారని ధ్వజమెత్తారు. ప్రపంచ శాంతిని కోరుకునే కమ్యూనిస్టు పార్టీ సంఘాలపై విషాన్ని వెదజల్లి ఇబ్బందులకు గురిచేయాలని, ఆర్ఎస్ఎస్ భావజాలాన్ని అమలుచేయాలనే నీచ సంస్కృతికి ఆజ్యం పోస్తున్నదని వారు ధ్వజమెత్తారు.ప్రజాస్వామ్యయుతంగా నిరసన చేసే హక్కును అడ్డుకోవడం బీజేపీ అజెండానా అని వారు ప్రశ్నించారు.దాడులకు పాల్పడితే తాము చూస్తూ ఊరుకునేది లేదని,తాము కూడా ప్రతి దాడులకు పాల్పడే ధైర్యం ఉందని, కానీ రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులు గుర్తొస్తున్నాయని, అందుకే సంయమనం పాటిస్తున్నామని వారు అన్నారు. దాడికి యత్నించిన బీజేవైఎం నేతలను గుర్తించి పోలీసులు తక్షణమే అరెస్ట్ చేయాలని లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేపడుతామని వారు హెచ్చరించారు.

# క్యూన్యూస్ కార్యాలయంపై దాడి




- గాల్లోకి ఐదు రౌండ్స్ కాల్పులు
- దాడులతో బిసి ఉద్యమాన్ని ఆపలేరు
- హత్యా రాజకీయాలకు భయపడను
- వచ్చేది బీసీ రాజ్యం మాత్రమే
- తీన్మార్ మల్లన్న

మేడిపల్లి మేజర్ న్యూస్ (జూలై 13): మేడిపల్లిలోని ఎమ్మెల్సీ తీన్ మార్ మల్లన్న క్యూన్యూస్ కార్యాలయం పై దాడి,ఎమ్మెల్సీ కవితపైతీర్మార్ మల్లన్న చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనకుగాను జాగృతి కార్యకర్తల దాడి వారిని అడ్డుకునేందుకు మల్లన్న వ్యక్తిగత సిబ్బంది గాల్లోకి ఐదు రౌండ్ల కాల్పులు జరిపినట్లు సమాచారం.అనంతరం ఎమ్మెల్సీ తీన్ మార్ మల్లన్నమాట్లాడుతూ..ఆదివారం ఉదయం సుమారుగా 11.30 గంటల సమయంలో క్యూన్యూస్ కార్యాలయం లోకి సుమారు 20మంది గుర్తు తెలియని వ్యక్తులు వచ్చి తన సిబ్బందిపై దాడిచేసి, పర్నీచర్ ధ్వసం చేస్తూ. తీర్మార్ మల్ల డౌన్ డౌన్ నినాదాలతో దాడిచేసి విధ్వసం సృష్టించారని తెలిపారు. నాతోపాటు పలువురికి గాయాలయ్యాయని, వెంటనే గన్ మెన్ దాడి తీవ్రతను గమనించి, వెంటనే గాల్లోకి ఐదు రౌడ్ల కాల్పును జరిపి ఆందోళన కారులను చెదర గొట్టారని తెలిపారు. హత్యాయత్నాలతో బీసీ ఉద్యమాన్ని ఆపలేరని ఇలాంటి తాటాకు చప్పుళ్లకు బయపడేది లేదని స్పష్టం చేశారు. కంచం మంచం అనే పదం తెలంగాణాల్లో ఊతపధం. నేను చేసిన దాడులకు వ్యాక్యలకు కట్టుబడి ఉన్నాను.నేను ఎం తప్పుడు మాటలను మాట్లాడానో ప్రజలే నిర్ణయిస్తారని, రౌడీల్లా నాపై దాడి చేయడమే కాకుండా మల్లి నాపై కేసు పెట్టారు. నా కార్యాలయం లో నారక్తాన్ని కళ్లజూశారు. ఈ రక్తం మరకలతోనే ప్రజల్లోకి వెళతానని,ప్రభుత్వం ఈఘటనపై స్పందించాలని అన్నారు.ఈ దాడి ఘటన పై మేడిపల్లి పోలీసులకు పిర్యాదు చేశానని, పోలీసులపై, వ్యవస్థపై మాకు చట్టంపై నమ్మకముందని, న్యాయం జరుగుతుందని నమ్ముతున్ననని తీన్మార్ మల్లన్న అన్నారు. తీన్మార్ మల్లన్న పిర్యాదు మేరకు మల్కాజిగిరి డీసీపపి, ఏసీపీ, క్యూన్యూస్ ఆఫీస్ కు చేరుకుని పరిశీలించి వివరాలను సేకరించారు. ఈమేరకు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు చేస్తున్నట్లు మేడిపల్లి పోలీసులు తెలిపారు.





## ఊరూరా అమ్మవార్లకు బోనాల వందనం

### ఉమ్మడి శామీర్ పేట మండలంలో సంప్రదాయంగా బోనాల పండుగ





శామీర్ పేట, మేజర్ న్యూస్ (జూలై 13):ఉమ్మడి శామీర్ పేట మండలంలోని గ్రామాల్లో ఆదివారం బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. డప్పుల దరువులు, శివసత్తుల శబ్దాలతో గ్రామాలు మార్మోగాయి. మహిళలు సంప్రదాయ వస్త్రధారణలో బోనమెత్తి అమ్మవార్లకు నైవేద్యం సమర్పించారు. ఆలయాల వద్ద ప్రత్యేక పూజలు, ఊరేగింపులు, కోలాటాలతో పండుగ ఉత్సాహంగా కొనసాగింది.మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి ఉమ్మడి మండలంలోని పలు గ్రామాల్లో జరిగిన బోనాల జాతరల్లో పాల్గొన్నారు. అమ్మవార్లను దర్శించి పూజలు చేసిన ఆయన, ప్రజలతో కలిసి పండుగ సంబురాల్లో భాగమయ్యారు.గ్రామ పెద్దలు,పోలీసుల చురుకైన సమన్వయంతో పండుగ సజావుగా సాగింది. స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ఆనందంగా బోనాల ఉత్సవాన్ని జరుపుకున్నారు.

## ఆదిత్య చిల్డ్రన్ హాస్పిటల్‌ను ప్రారంభించిన చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య







శంకరపల్లి మేజర్ న్యూస్ (జూలై 13) చిన్నపిల్లలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. ఆదివారం రోజున శంకర్పల్లి పట్టణ కేంద్రంలో హైదరాబాద్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన ఆదిత్య చిల్డ్రన్ హాస్పిటల్ ను సినీ హీరో ఆది సాయికుమార్ తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వసతులతో, 24 గంటలు చిన్న పిల్లలకు మెరుగైన సేవలు అందించడానికి కార్పొరేట్ స్థాయిలో పట్టణ కేంద్రంలో ఆదిత్య హాస్పిటల్ ఏర్పాటు చేయడం సంతోషకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఆదిత్య, డాక్టర్ మాధవిలత,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గనాటే రాజును సన్మానించిన మాజీ కౌన్సిలర్



జల్‌పల్లి, మేజర్ న్యూస్ (జూలై 13):బోనాల పండుగ సందర్భంగా జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీ మాజీ కౌన్సిలర్ పల్లపు శంకర సామాజిక సంఘకర్త గణాటే రాజును ఘనంగా సన్మానించారు. శ్రీరామ కాలనీలో గల ఆలయాలలో నిరంతరం పూజలు, సామాజిక సేవలు చేస్తూ, సంఘ సేవ చేస్తున్నందుకు తమ వంతు సత్కారం అందించామని అన్నారు. ఈ కార్యక్రమంలో పల్లపు భీమ్, ప్రభాకర్, మల్లేష్ తదితరులు ఉన్నారు.

## తీన్మార్ మల్లపై దాడి హేయమైన చర్య

### – బీసి సేన నందిగామ మండల అధ్యక్షులు తోట మహేందర్



నందిగామ, మేజర్న్యూస్ (జూలై 13): అన్యాయాలు, అవినీతిని నిర్భయంగా ప్రశ్నిస్తూ పేదల పక్షాన నిలుస్తున్న ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నపై, క్యూ న్యూస్ కార్యాలయంపై ఎమ్మెల్సీ కవిత అనుచరుల దాడి హేయమైన చర్య అని బీసి సేన నందిగామ మండల అధ్యక్షులు తోట మహేందర్ మండిపడ్డారు. రోజురోజుకు మీడియా ప్రతినిధులు, సంస్థల కార్యాలయాలపై దాడులు పెరుగుతున్నాయని, ప్రజాస్వామ్యానికి మచ్చ తెచ్చే ఇలాంటి దాడులను అరికట్టేందుకు పాలక ప్రభుత్వాలు వెంటనే కఠినవైఖరి అవలంభించాల్సిన అవసరముందని ఆయన పేర్కొన్నారు. ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న క్యూ న్యూస్ కార్యాలయపై ఎమ్మెల్సీ కవిత అనుచరులు దాడి చేసిన ఘటనపై ఆదివారం బీసి సేన మండలాధ్యక్షులు మాట్లాడుతూ తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తీన్మార్ మల్లన్న పై జరిగిన దాడి యావత్ బీసీల పై జరిగిన దాడిగానే పరిగణించాలన్నారు. లిక్కర్ స్కామ్ లో తిహార్ జైలుకు వెళ్లిన కవిత, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను తుంగలో తొక్కి యావత్ తెలంగాణ మహిళల మనోభావాలను దెబ్బ తీశారని మహేందర్ విమర్శించారు.మీడియా ప్రతినిధులు, సంస్థలపై దాడులు పునరావృతం అయితే బీసి సేన ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్త ఆందోళనలు చేపట్టడం ఖాయమని ఆయన పేర్కొన్నారు.

## ఈ నెల 17 నుండి పెద్ద పల్లికి ఆర్టీసీ బస్సు
### గ్రామ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కె నర్సింహారావు



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** తెల్కపల్లిమండల పరిధిలోని పెద్దపల్లి గ్రామానికి ఈనెల 17 నుంచి ఆర్టీసీ బస్సు రానుందని గ్రామ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు కే, నరసింహారావు తెలిపారు. ఆర్టీసీ బస్సును పెద్దపల్లి నుంచి తెలకపల్లి మండల కేంద్రానికి నడిపి సామని ఎమ్మెల్యే డాక్టర్ కుచ్ కుల రాజేశ్వరి రెడ్డి ఆమె ఇచ్చారు అదేవిధంగా పెద్దపల్లి నుంచి మరికల్ వరకు మంజూరైన బీటీ రోడ్డు పనులను ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి ప్రారంభించనున్నట్లు తెలిపారు. కొంతకాలంగా బస్సు సౌకర్యం లేనందున ప్రజలు ఇబ్బంది పడుతుండడంతో ఈ విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వెళ్ళగా స్పందించి బస్సు సౌకర్యం ఏర్పాటు చేసినట్లు పెద్దపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు కె. నరసింహారావు తెలిపారు.

## ఈనెల 17వరకుపొడిగించిన రెవెన్యూ మేళా గడువు



**నాగర్ కర్నూల్, మేజర్ న్యూస్:** సోమవారం నుంచి శనివారం వరకు మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన రెవెన్యూ మేళా కు ప్రజల నుంచి పెద్ద ఎత్తున స్పందన వచ్చింది. ఇట్టి మేళా లో 288 దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు వీటిలో నూతన ఇంటి నెంబర్ కొరకు - 148, అస్థి మార్పిడి - 94 , పేరు సవరణ - 27, టాక్స్ రివిజన్ - 19. ఈ దరఖాస్తులను ఇప్పటికే వెరిఫికేషన్ పూర్తి చేయడం జరిగిందనిమరియు 3 రోజుల్లోగా ప్రొసీడింగ్స్ జారీ చేయడం జరుగుతుందని మునిసిపల్ కమిషనర్ నాగిరెడ్డి ప్రకటనలో తెలిపారు. ప్రజలకు అందుబాటులో రెవిన్యూ మేళాను మరొక 4 రోజులు అనగా జూలై 17 వరకు (గురువారం) పొడిగించడం జరుగుతుంది. కావున ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

## స్నేహితుల కుటుంబానికి70.000/ వేలు ఆర్థిక సాయం



**మహమ్మదాబాద్ మేజర్ న్యూస్ :** మహమ్మదాబాద్ మండల పరిధిలో గాధిర్యాల్ గ్రామానికి చెందిన చాకలి హన్మంత్ బొట్ల.గడ్డతండాకు చెందిన, మోహన్ గతకొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ, మృతి చెందడం జరిగింది.విషయం తెలుసుకున్న తోటి స్నేహితులు. 1998-1999. హనుమంతు, మోహన్, స్నేహితులతో కలిసి జెడ్.పి.హెచ్.ఎస్ పుట్టపహాడ్ పాఠశాలలో పదవ తరగతి చదువుకున్నారు.మా స్నేహితులు చనిపోవడం చాలా బాధాకరమని.తోటి స్నేహితుల అన్నారు.మృతి చెందిన ఇద్దరు స్నేహితుల కుటుంబానికి టెన్త్ క్లాస్ బ్యాచ్ స్నేహితులు 70.000/- ఆర్థిక సాయం అందజేశారు.కార్యక్రమంలో టెన్త్ క్లాస్ మిత్ర బృందం పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**కోయిల్ కొండ మేజర్ న్యూస్ :** 1990-1991 సంవత్సరానికి చెందిన పదో తరగతి పూర్వ విద్యార్థులు మండల కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ హై స్కూల్ లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశంలో వాళ్ళు చదువుకున్న రోజుల్లో ఉపాధ్యాయులు బోధించిన పాఠంశాల గురించి జ్ఞాపకార్థం చేసుకొని సంతోషం వ్యక్తం చేశారు. జ్ఞాపకార్థం కోసం వారు చదువుకున్న పాఠశాలకు పూర్వ విద్యార్థులు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడానికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. చదువు చెప్పిన ఉపాధ్యాయులకు శాలువలతో సత్కరించి జ్ఞాపకార్థం కోసం మెమొంట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ,పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థలో బీసీ లకు 42% రిజర్వేషన్

**- కోటపై సంబరాలు**



**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి మరియు జిల్లా అధ్యక్షుడు దేవరకద్ర ఎమ్మెల్యే జిత్.మధుసూదన్ రెడ్డి సూచన మేరకు ఆదివారం జిల్లా కేంద్రంలో కొత్త బస్టాండ్ దగ్గర అంబేద్కర్ చౌరస్తాలో ఓబీసీ సెల్ పట్టణ అధ్యక్షుడు బండి మల్లేష్ ఆధ్వర్యంలో బీసీ లకు సంబంధించిన 42% రిజర్వేషన్ క్యాబినెట్లో ఆమోదించిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సంబరాలు చేసుకోవడం జరిగింది. కన్యాకుమరి నుండి కాశ్మీర్ వరకు భారత్ జోడోయాత్ర లో పాదయాత్ర చేసిన రాహుల్ గాంధీ బడుగు బలహీన వర్గాలకు అన్ని విధాలుగా న్యాయం జరగాలంటే వాళ్ళ జనాభా ఎంతో వాళ్లకు వాటా కూడా అంతే ఉండాలని అప్పుడే బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందని రేపు తెలంగాణలో అధికారంలోకి వచ్చిన వెంటనే బీసీ కుల గణన చేపట్టి 42% బీసీ రిజర్వేషన్ తప్పకుండా చేస్తామని మాట ఇచ్చి ఈరోజు నిలబెట్టుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ కి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి , పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ లకు క్యాబినెట్ మంత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డి సి సి మహిళా అధ్యక్షురాలు చలువ గాలి వసంతక్క ,మీడియా కన్వీనర్ సి జె బెనహర్ ,వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మత్ అలీ సీనియర్ నాయకుడు చలువ గాలి రాఘవేందర్ రాజు ,సాయిబాబా అవేజ్ రాములు యాదవ్ , గంజి ఆంజనేయులు, చంద్రశేఖర్ శేఖర్, తాహిర్ బాయ్, మాజీ కౌనిలర్లు నాగరాజు, శ్రీనివాసులు, ప్రశాంత్, పాతూరు కుమార్, సేవాదళ్ జగదీష్. అలీ బాయ్. మహిళలు వెంకట్ లక్ష్మి, విజయలక్ష్మి, సహజ రామలక్ష్మి, ఏనుగొండ మురళి, జహీర్ బాయ్, దోమ పరమేశ్వర్, కిరణ్ ముదిరాజ్, వీరన్న పేట్ నరసింహ, నక్క శ్రీను, నరసింహ, లీడర్ అనుప, ఆంజనేయులు, మురళి, అజీజ్ మరియు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీలలో కుంటూ పడుతున్న అభివృద్ధి

- మస్కిటో శానిటేషన్ కు నోచుకోని పల్లెలు
- గ్రామపంచాయతీలలో మిషన్ భగీరథ లీకేజీలు, తడి చెత్త పొడిచెత్త, ఎత్తుకుపోయేటందుకు డీజిల్ లేక డీలాపడ్డాట్రాక్టర్లు
- వంద శాతం పూర్తికాని మరుగుదొడ్లు పల్లెల్లో ప్రభలుతున్న అంటువ్యాధులు
- 18 నెలలుగా ఆర్థిక ఇబ్బందుల్లో గ్రామ కార్యదర్శులు





**మదనాపురం మేజర్ న్యూస్:** పల్లెలు దేశానికి పట్టుకొమ్మలు అంటారు 70 శాతానికి పైగా జనాభా గ్రామాలలోని నివసించే దేశం మనది. కాబట్టి గ్రామ అభివృద్ధి దేశ అభివృద్ధి అందుకే ప్రభుత్వాలు గ్రామాలను అభివృద్ధి చేయడానికి గ్రామీణ పరిపాలన వ్యవస్థను బలోపేతం చేయడానికి కృషి చేస్తున్నాయి. సర్పంచుల పదవీకాలం అయిపోయి 18 నెలలు అవుతుంది. సర్పంచుల పదవీకాలం ముగియడంతో పల్లెల్లో అభివృద్ధి కుంటుటుపడిపోయింది. గ్రామ పంచాయతీలకు వచ్చే నిధులు కేంద్రం నుండి నేరుగా కేటాయిస్తుంది. 2011 జనవరి కల ప్రకారం ఆర్థిక వ్యవస్థ గ్రామాలకు నిధులు కేటాయిస్తుంది. గ్రామ అభివృద్ధి మౌలిక సదుపాయాల కల్పన పచ్చదనం పెంపొందించడానికి పారిశుద్ధ్య నిర్వహణకు వీధి దీపాలకు పంచాయతీ కార్మికులకు జీతాలు చెల్లించడానికి ఖర్చు చేసే నిధులు కూడా నేరుగా రాకపోవడంతో కనీసం వాటర్ ట్యాంకులలో బ్లీచింగ్ పోవడం వేయడానికి కూడా ఆర్థిక ఇబ్బందుల్లో పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు. గ్రామ పంచాయతీ బాడీ లేకపోవడంతో నిధులు ఆగిపోయాయి.ప్రస్తుతం ఉన్నది వర్షాకాలం దోమలు నివారించడానికి మెస్కిటో సానిటేషన్ కూడా నిధులు లేకుండా పోయాయి. మిషన్ భగీరథ లీకేజీలతో పల్లెల్లో ప్రజలకు తాగునీటి కష్టాలు తప్పడం లేదు. వారానికి రెండు మూడు సార్లు రిపేర్లు. గ్రామపంచాయతీ మోటర్లు పాడవడంతో రిపేరు చేయడానికి కూడా నిధులు లేకుండా పోయాయి. తడి చెత్త పొడి చెత్త వేరు చేసే ట్రాక్టర్లకు డీజిల్ లేక డీలపడ్డాయి గ్రామాలకు ప్రథమ పౌరులైన సర్పంచులు లేకపోవడం తో పల్లెల్లో అభివృద్ధి పాతర వేసింది. జిల్లా కలెక్టర్ గ్రామాలపై దృష్టి పెట్టి గ్రామాలలో పారిశుద్ధ్యం చర్యలు చేపట్టండి.



**దేశీ కొండన్న యాదవ్ నెల్విడి మాజీ సర్పంచ్.** మిషన్ భగీరథ లీకేజీల వల్ల గ్రామ పంచాయతీలలో తాగునీటి సమస్య ఎదురవుతుంది. గ్రామపంచాయతీ లలో బాడీ లేక పోవడం వల్ల పరిపాలన స్తంభించింది.



**అభిప్రాయ సేకరణ :** సర్పంచుల కాలం అయిపోయి 18 నెలలు అవుతుండడంతో గ్రామ పంచాయతీకి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి నిధులు ఆగిపోయి గ్రామాలలో అభివృద్ధి ఆగిపోయింది.



**శ్రీనివాసులు మాజీ సర్పంచ్ దంతనూరు.** ప్రస్తుతం వర్షాకాలం ఉండడంతో ఊర్లలో చెత్త పేరుకుపోయి పారిశుద్ధ్యం లోపించడంతో దోమలు ఈగలు వలన విష జ్వరాలు వస్తాయి ఊర్లలో మస్కిటో శానిటేషన్ చేయాలి.



సుంకాల కురమన్న కోన్నూరు మాజీ వార్డు సభ్యులు

## రోడ్డు ప్రమాదంలో మరణించిన వెల్డింగ్ కృష్ణయ్య కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన అంబేద్కర్ యూత్ సభ్యులు



**పెద్దమందడి మేజర్ న్యూస్ :** పెద్దమందడి మండలంలో ఈ నేల 7తేది న రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కొమ్ము వెల్డింగ్ కృష్ణయ్య కుటుంబానికి ఆదివారం రోజు పెద్దమందడి మండల అంబేద్కర్ యూత్ సభ్యులు, కాలనీవాసులు అందరూ కలిసి మానవత దృక్పథంతో ఆ యొక్క కుటుంబానికి ఆర్థిక సాయం 32,000/- రూపాయలను అందజేశారుతర్వాత ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి, కుటుంబ సభ్యులందరికీ దైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యూత్ సభ్యులు మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
మహబూబ్‌నగర్ జిల్లా :
హన్వాడ, భూత్పూర్, మూసాపేట, కౌకుంట్ల, రాజాపూర్
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757